ప్రజల కోసం.. ప్రకృతి కోసం.. సామాన్యుల గొంతుగా.. సామాజిక సమరంగా..

# ధర్మఘంటి

TELTEL/2012/47103

జాతీయ తెలుగు దిన పత్రిక

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 315 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | బుధవారం 11 ఫిబ్రవరి 2026 | పేజీలు : 12 | వెల : 3

Circulated by: Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

### ప్రభుత్వానికి టెలికాం కంపెనీలు చెల్లించాల్సిన బకాయి రూ. 1.77 లక్షల కోట్లు

2024-25 ఆర్థిక సంవత్సరం నాటికి భారత ప్రభుత్వానికి టెలికాం కంపెనీలు చెల్లించా ల్సిన సర్దుబాటు చేసిన స్థూల రాబడి(ఏజీఆర్) బకాయిలు రూ. 1.77 లక్షల కోట్లకు పైగా ఉన్నాయి. ఈ మేరకు అధికారి క డేటా వివరాలను ప్రభుత్వం పార్లమెంటుకు

### వాణిజ్య ఒప్పంద ప్రభావం పడొచ్చు

మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై వెలువడిన భారత్-అమెరికా సంయుక్త ప్రకటన ప్రభావం ఈవారం మన స్టాక్ మార్కెట్లపై ఉంటుంది. మన వస్తువులపై అమెరికా టారిఫ్‌లు 50% నుంచి 18 శాతానికి తగ్గుతాయి. సముద్ర ఉత్పత్తులు, జౌళి, ఇతర కార్మిక ఆధారిత రంగాలకు ప్రయోజనం కలగనుంది. సాంకేతికంగా చూస్తే నిఫ్టీ-50కి 25,500 పాయింట్ల వద్ద మద్దతు, 25,750 వద్ద నిరోధం కనిపించొచ్చు.



### అవిశ్వాసం తేలేదాకా
## కుర్చీ ఎక్కను..

- స్పీకర్ ఓం బిర్లా సంచలన నిర్ణయం!
- లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్షాల అవిశ్వాస తీర్మానం నోటీసు
- ఈ విషయం తేలేదాకా విధులకు దూరంగా ఉంటానన్న ఓం బిర్లా
- ఇది తన నైతిక బాధ్యత అని, చర్చ జరగాల్సిందేనని స్పష్టం చేసిన స్పీకర్
- మార్చి 9న అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే అవకాశం




### లిబియా తీరంలో
## వలసదారుల పడవ మునక..

- లిబియా తీరంలో రబ్బరు బోటు బోల్తా
- 55 మంది వలసదారులలో 53 మంది మృతి
- మృతుల్లో ఇద్దరు పసిపిల్లలు కూడా ఉన్నట్లు వెల్లడి
- ఈ ఏడాది మధ్యధరా సముద్రంలో 500 మంది మరణించినట్లు ఐఓఎం అంచనా
- లిబియాలో నెలకొన్న అరాచకమే కారణమంటున్న నిపుణులు

# నేడే పుర పోరు

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం సర్వం సిద్ధం

- బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్
- ఓటింగ్ కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు సిద్ధం
- అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు
- కంట్రోల్‌రూమ్ నుంచి ప్రత్యక్ష పర్యవేక్షణ




హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కి సర్వం సిద్ధమైంది. మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల ఎన్నికల పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి బ్యాలెట్ పేపర్లు, బాక్సులు, ఇతర ఎన్నిక సామగ్రిని తీసుకొని ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. జిల్లాలన్నింటిలోనూ పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. విస్తృతంగా తనిఖీలు చేయాలని ఓట్ల లెక్కింపు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల బృందాలకు ఎస్ఈసీ రాణికుముదిని దిశానిర్దేశం చేశారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2,982 వార్డుల్లో - మిగతా3లో



### మున్సిపల్ ఎన్నికల్లో
## బీజేపీ గెలుస్తుంది


- 'కావాలంటే మీరు రేవంత్‌ఖాన్ అని మార్చుకోండి'
- తాను ఎవరికీ దత్తపుత్నుడ్ని కాదనే విషయాన్ని రేవంత్ తెలుసుకుంటే మంచిదన్నారు
- కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్‌రెడ్డిదా..? లేక కిషన్‌రెడ్డిదా?
- ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఒక సీటు రాదని మాట్లాడారు
- నా పేరు మార్చినా ఎన్ని మాట్లాడినా గెలిచేది బీజేపీనే

ఢిల్లీ

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని కేంద్రమంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తాను ఎవరికీ దత్తపుత్నుడ్ని కాదనే విషయాన్ని రేవంత్ తెలుసుకుంటే మంచిదన్నారు. తన తల్లి పెట్టిన పేరును మార్చడానికి రేవంత్ ఎవరని, కావాలంటే రేవంత్.. రేవంత్‌ఖాన్ అని పేరు మార్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ తాము నిప్పులు - మిగతా3లో

# 'నా పుస్తకం స్టేటస్ ఇదే'

- 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై ఎంఎం నరవణే ట్వీట్
- 24 గంటల్లో రెండోసారి 'పెంగ్విన్' వివరణ
- ప్రీ ఆర్డర్ పుస్తకాలు, పబ్లిష్ అయిన పుస్తకాలు ఒకేలా ఉండవని చెప్పిన ప్రచురణ సంస్థ





# పాలన మీద పట్టు లేదు, పట్టి లేదు

- ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్న ఏపీ..
- ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నరు..? : హరీష్ రావు
- మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు
- ఇండెంట్లు లేవు, బోర్డు అనుమతులు లేవు
- ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది

హైదరాబాద్

కృష్ణా నదీ జలాలను ఏపీ అప్పనంగా తీసుకుపోతున్నదని.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నానని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు అన్నారు. ఇండెంట్లు లేవు, బోర్డు అనుమతులు లేవు. ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది. తెలంగాణ - మిగతా3లో





### రూ.3.25 లక్షల కోట్లతో 114 రఫేల్ యుద్ధవిమానాలు

- అతి పెద్ద రక్షణ ఒప్పందానికి ఈ వారమే డీల్!
- 'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ యుద్ధ విమానాలు కీలకం
- హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు

# పదవుల పండుగ!

- మున్సిపల్ ఎన్నికల తర్వాత పదవులు...
- ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ
- ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట
- క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు



హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ చేయనున్నారా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట. అయితే కొందరు తమకు పదవులు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని అల్టిమేటం జారీ చేస్తున్నారట. ఇంకొందరు అయితే తమకు పదవులు ఇవ్వకపోయినా సరే, కానీ వేరే పార్టీ నుంచి వచ్చిన వలస నేతలకు పోస్టులు ఇవ్వొద్దని అగ్రనేతలకు తేల్చి చెబుతున్నారట. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర స్టార్ట్ కానుందట. క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోందట. మరోవైపు కులసంఘాల కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీపై కూడా - మిగతా3లో

## అసోంలో 2.4 లక్షల ఓట్లు తొలగింపు

- ఎస్ఆర్ అనంతరం కొత్త ఓటర్ల జాబితా విడుదల
- రాష్ట్రంలో మొత్తం 2,49,58,139 మంది ఓటర్లు
- మొదట ఇంటిగ్రేటెడ్ ఓటర్ల జాబితాను గత ఏడాది డిసెంబర్ 27న ప్రకటించారు
- రాష్ట్రంలోని 126 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్ఆర్ నిర్వహించి తాజా జాబితా విడుదల



# సంపాదకీయం

## సాంకేతికత రంగంలో 'ఆమె'ను పాత్ర ఎక్కడా!

నేటి అత్యాధునిక డిజిటల్-ఏఐ యుగంలో యువత అవకాశాలకు హద్దులు లేకుండా పోతున్నాయి. సైన్స్, టెక్నాలజీ రంగాలు కొత్తపుంతలు తొక్కుతూ భూమిని కుగ్రామంగా మార్చి వేశాయి. నేటి విద్యావంతులు, వృత్తిపరమైన నిపుణులు, టెక్నోక్రాట్లు దినదినం నూతన ఆవిష్కరణలు, విలక్షణ ఆలోచనలతో సరి కొత్త ప్రపంచాన్ని రుచి చూపిస్తున్నారు. సైన్స్-టెక్నాలజీ రంగాల్లో పురుషులు, కళాశాల యువకులు మాత్రమే అధికంగా ఉండడం, మహిళలు/ బాలికల సంఖ్య అతి తక్కువగా ఉండడంతో శాస్త్రసాంకేతిక రంగాల్లో జరగవలసిన ప్రగతి నమోదు కావడంలేదు. ప్రకృతిలో సగం అయిన మహిళాశక్తియు క్తులను కూడా ఈ రంగంలో వినియోగిస్తే సత్వర సత్ఫలితాలు వస్తాయని గమనించాలి. నేడు విద్యాలయాల్లో సైన్స్-టెక్నాలజీ విద్యను అభ్యసించే బాలికలు, యువతుల సంఖ్య చాలా తక్కువగా ఉంటున్నది. ఈ మధ్య కాలంలో సైన్స్ చదివే బాలికలు, యువతుల సంఖ్య కొంత వరకు పెరిగినా సాధించాల్సింది చాలా ఉందని గమనిస్తూ వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించడం అవసరం అని తెలుసుకోవాలి. ప్రపంచ తొలి మహిళా నోబెల్ పురస్కార గ్రహీత మేడమ్ క్యూరీ, రసాయనశాస్త్రంలో తొలి డాక్టరేట్ పొంది భారతీయ పరిశోధకురాలు అసిమా చటర్జీ లాంటి కొందరు మహిళలు సైన్స్ లోతులను చూసి తమ వంతు పరిశోధన ఫలితాలను ప్రపంచానికి అందించడం చూసాం. మేడమ్ క్యూరీ రెండు నోబెల్ బహుమతులను పొందిన ఏకైక మహిళగా చరిత్ర సృష్టించారు. సైన్స్ రంగంలో వెలుగొందిన మహిళలను ఆదర్శంగా తీసుకొని నేటి ప్రపంచ వనితలు సైన్స్ రంగాన్ని ఎంచుకొని మహోన్నత శిఖరాలను తాకే విధంగా తమ వైజ్ఞానిక పరిణతిని ప్రదర్శించాలనే సందేశం ఇవ్వడానికి, నేటి బాలికలు/యువతులను సైన్స్ వైపు ఆకర్షించడానికి ఐరాస-యూనిసెఫ్ చొరవతో 2015 నుంచి ప్రతి ఏట "సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినోత్సవాన్ని" పాటించడం కొనసాగుతున్నది. పాఠశాలలో బాలికలు, ఉపాధ్యాయులు, విద్యాలయ యాజమాన్యాలు, తల్లితండ్రులు, పౌర సమాజం, శాస్త్ర సాంకేతిక శాస్త్రజ్ఞుల సంఘాలు, ప్రభుత్వాలు, సంబంధిత వర్గాలు ఐక్యతతో నడుంబించి బాలికలు/యువతుల దృష్టిని "స్టెమ్-ఎస్‌టిఈఎం"- సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ అండ్ మ్యాథమాటిక్స్ రంగాల వైపు మరల్చే ప్రయత్నాలు చురుకుగా చేయడం ద్వారా మరింత వేగంగా వైజ్ఞానిక పరిశోధన ప్రగతి నమోదు అవుతుందని ప్రచారం చేయడం జరగాలి. నేడు 33 శాస్త్రం మహిళా శాస్త్రజ్ఞులు, 35 శాతం బాలికలు/యువతులు స్టెమ్ రంగంలో కొనసాగుతున్నారని, దీనిని 50 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని పురుషాధిక్య సమాజం బేషరతుగా ఒప్పుకోవాలి. సైన్స్-టెక్నాలజీ (స్టెమ్) రంగంలో లింగ సమానత్వ సాధన సాకారం కావడానికి కావలసిన ప్రచారం, తగు ప్రోత్సాహం ఇవ్వడానికి ప్రతి ఏట11 ఫిబ్రవరిన "సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం" నిర్వహిస్తున్నారు. 2026 నిర్వహిస్తున్న 'సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం' ఇతివృత్తంగా "సైన్స్-టెక్నాలజీ రంగా తలుపులు తెరిచి "ప్రణాళికలు ప్రభావం చూపడం : స్టెమ్ విద్యలో లింగ అసమానతల తగ్గింపు" అనే అంశాన్ని తీసుకొని పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నారు. 1901 నుంచి 2024 వరకు 1,012 మంది శాస్త్రజ్ఞులు నోబెల్ బహుమతులను పొందగా, అందులో 64 మంది మాత్రమే మహిళా శాస్త్రవేత్తలు ఉండడం విచారకరం. ఇప్పటి వరకు సైన్స్ రంగాల్లో 976 (28 సంస్థలు అదనం) మంది సైంటిస్టులు నోబెల్ బహుమతులు పొందగా, అందులో 25 మంది మాత్రమే మహిళలు ఉండడం గమనార్హం. మెడిసిన్ రంగ నోబెల్ బహుమతుల్లో 5.6 శాతం, రసాయన శాస్త్రంలో 4.1 శాతం భౌతికశాస్త్రంలో 1.8 శాతం మహిళలు మాత్రమే ఉండడం సోచనీయం. ఈ గణాంకాలు మంoooooన ప్రస్తుత పురుష సమాజ కర్తవ్యాన్ని వేలెత్తి చూపుతున్నాయి. నేటి పౌర సమాజం, ముఖ్యంగా పురుష పుంగవులు తగిన చొరవను చూపుతూ బాలికలను, యువతులను స్టెమ్ రంగాల వైపు ఆకర్షించడం జరగాలి. 'మహిళలకు సైన్స్ అవసరం' కన్న 'సైన్స్‌కు మహిళలు అవసరం' అనే నినాదాన్ని నిజం చేయాలి. సైన్స్-టెక్నాలజీ రంగం మహిళలకు తగినది కాదనే దురభిప్రాయాన్ని చెరిపేసి, చిన్న ప్రయోగశాల నుంచి అనంత అంతరిక్షం వరకు మహిళలు ఎదగడం చూద్దాం. సైన్స్-టెక్నాలజీ రంగాలకు బాలికలు, యువతులను ఆకర్షిస్తూ, తగు స్కాలర్‌షిప్స్ అందిస్తూ, మహిళా వైజ్ఞానిక శాస్త్రవేత్తల ప్రగతిని గుర్తిస్తూ ముందుకు సాగుదాం. సైన్స్-టెక్నాలజీ రంగాల్లో 'ఆమె' మేధో సంపత్తిని పెట్టుబడిగా పెడదాం.

# ఏకాత్మతా మానవవాద సిద్ధాంత కర్త దీన్‌దయాళ్



కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబం లో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తరప్రదేశ్‌లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ జీ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ, చదువు తున్నప్పుడు ఆర్‌ఎస్‌ఎస్‌తో పరిచయం ఏర్పడింది. 1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎ, డిగ్రీ, ఉపాధ్యాయ శిక్షణ ఎంఎ, ప్రథమ సంవత్సరం పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖంపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింప జేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తరప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టు కున్నాయి. సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా "రాష్ట్ర ధర్మ", అనే ఒక మాస పత్రిక, "పాంచజన్య" అనే వారపత్రిక, "స్వదేశ్" అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ జీ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొన సాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయ పథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాదకులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్త మౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని వివరించే క్రమంలో "ఏకాత్మతా మానవతా వాదం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారు. గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్‌ఎస్‌ఎస్ పై కూడా మోపిన నేపథ్యంలో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా "హిమాలయ" అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యా నేరంలో ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయన లోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దయాళ్‌జీ రాశారు. 1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీ కరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక ప్రకారంగా పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాధరావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ జీ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశవ్యాప్తంగా పటిష్ఠ పరచిన ఘనత దీనదయాళ్‌జీకి ఆయన సహచరులకు దక్కుతుంది. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారికి సవాలు విసురుతూ, ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్‌జీ కార్యకర్తల హృదయాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూరగొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృతకృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహాసభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారు. ఆ కీర్తియే జనసంఘ్ సిద్ధాంత వ్యతిరేకుల కినుకకు కారణమైంది. రాజకీయాలకు చిత్తశుద్ధి గల నేత బలి అయినారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్‌జీ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది.

# మున్సిపల్ సమరం: పోలింగ్ రోజు వ్యూహాల యుద్ధం

నేడు మున్సిపల్ పోలింగ్ నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు మరొకసారి ఉత్కంఠ భరిత దశలోకి ప్రవేశించాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణంగా పట్టణ పాలనకు సంబంధించినవిగా కనిపించినా, వాస్తవానికి ఇవి రాష్ట్ర స్థాయి రాజకీయాలపై ప్రభావం చూపే కీలక సమరాలుగా మారాయి. మున్సిపల్ ఎన్నికలు ప్రజల దైనందిన జీవితాలకు అత్యంత సమీపంగా ఉండే పరిపాలనా వ్యవస్థకు ప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియ కావడంతో, ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ పోరును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటాయి. ఈ నేపథ్యంలో పోలింగ్ రోజున పోల్ మేనేజ్‌మెంట్, వనరుల వినియోగం, ఓటర్ల మొగ్గును ప్రభావితం చేసే వ్యూహాలు అన్నీ ఒకేసారి కేంద్రీకృతమై కనిపిస్తాయి. మున్సిపల్ ఎన్నికల పూర్వాపరాలను పరిశీలిస్తే, పట్టణీకరణ వేగవంతమైన కొద్దీ స్థానిక సంస్థల ప్రాధాన్యం గణనీయంగా పెరిగింది. జనాభా పెరుగుదల, పట్టణ సేవలపై ఒత్తిడి, మౌలిక వసతుల విస్తరణ అవసరం వంటి అంశాలు మున్సిపల్ పాలనను రాజకీయంగా కీలకంగా మార్చాయి. గత రెండు దశాబ్దాల్లో పట్టణ జనాభా శాతం నిరంతరం పెరుగుతూ రావడం వల్ల, మున్సిపల్ సంస్థలు కేవలం చెత్త సేకరణ లేదా రహదారుల మరమ్మతులకే పరిమితం కాకుండా, పట్టణాభివృద్ధి, పన్నుల సేకరణ, పౌర సేవల డిజిటలైజేషన్ వంటి విస్తృత బాధ్యతలను చేపట్టాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు పట్టణ ఓటర్ల రాజకీయ దృక్పథాన్ని ప్రతిబింబించే సూచికలుగా మారాయి. పోలింగ్ రోజున ప్రధానంగా చర్చకు వచ్చే అంశం పోల్ మేనేజ్‌మెంట్. ఇది కేవలం ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకు రావడమే కాదు; బూత్ స్థాయి వ్యూహాల సమన్వయం, కార్యకర్తల నియోజకవర్గ వారీ చురుకుదనం, ఓటర్ల జాబితాల పరిశీలన, చివరి నిమిషం సంప్రదింపులు వంటి అనేక అంశాల సమ్మిళితం. ప్రతి ప్రధాన పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేసి, ఓటర్ల సామాజిక, ఆర్థిక నేపథ్యాలను విశ్లేషిస్తూ మైక్రో స్థాయిలో ప్రణాళికలు రూపొందిస్తుంది. పోలింగ్ రోజున ఉదయం నుంచే ఓటింగ్ శాతం ఎలా పెరుగుతోంది, ఏ వార్డుల్లో ఓటింగ్ మందగిస్తోంది వంటి వివరాలను సమయానుకూలంగా విశ్లేషిస్తూ వ్యూహాలను మార్చడం ఆధునిక పోల్ మేనేజ్‌మెంట్‌లో కీలక భాగంగా మారింది. ప్రధాన పార్టీల పోరు ఈ ఎన్నికల్లో బహుముఖంగా కనిపిస్తుంది. అధికార పార్టీ తన పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాన అజెండాగా ప్రస్తావిస్తూ పట్టణ ఓటర్ల విశ్వాసాన్ని నిలబెట్టు కునేందుకు ప్రయత్నిస్తుంది. ప్రతిపక్షాలు మాత్రం స్థానిక సమస్యలు, పన్నుల భారం, మౌలిక వసతుల లోపాలు వంటి అంశాలను ప్రస్తావిస్తూ వ్యతిరేకతను సమీకరించేందుకు కృషి చేస్తాయి. మున్సిపల్ ఎన్నికల ప్రత్యేకత ఏమిటంటే, ఇక్కడ అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక పరిచయాలు, సామాజిక వలయాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల పార్టీ చిహ్నం ఎంత ముఖ్యమో, అభ్యర్థి స్థానిక ప్రాతినిధ్యం కూడా అంతే ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. ఓట్లను అనుకూలంగా మలచు కోవడానికి ఎత్తుకు పై ఎత్తులు వేయడం ఎన్నికల రాజకీయాల్లో కొత్త విషయం కాదు. అయితే ఇటీవలి కాలంలో ఈ వ్యూహాలు మరింత వ్యవస్థీకృత రూపం దాల్చాయి. డేటా ఆధారిత ప్రచారం, ఓటర్ల విభజన, లక్ష్యిత కమ్యూనికేషన్ వంటి పద్ధతులు పట్టణ ఎన్నికల్లో విస్తృతంగా వినియోగంలోకి వచ్చాయి. సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపులు, స్థానిక ప్రభావశీలుల ద్వారా సందేశాల వ్యాప్తి వంటి మార్గాలు పోలింగ్ రోజుకూడా చురుకుగా కొనసాగుతాయి. చివరి నిమిషం వరకు ఓటర్లను ప్రభావితం చేయాలనే ప్రయత్నం ప్రతి పార్టీలోనూ స్పష్టంగా కనిపిస్తుంది. మానవ వనరులు, ప్రచార సామగ్రి, రవాణా సౌకర్యాలు, డిజిటల్ కమ్యూనికేషన్? కలిసి ఒక సమగ్ర ఎన్నికల యంత్రాంగాన్ని నిర్మిస్తాయి. బూత్ స్థాయిలో కార్యకర్తల మోహరింపు, ఓటర్ల రాకపోకలకు సహకారం, ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించే సమన్వయం? ఇవి పోల్ మేనేజ్‌మెంట్‌లో భాగం. ఎన్నికల సంఘం కఠిన నిబంధనలు అమలు చేస్తున్న నేపథ్యంలో, ప్రతి పార్టీ తన వ్యూహాలను చట్టబద్ధ పరిధిలోనే అమలు చేయాల్సిన అవసరం పెరిగింది. గణాంకాల పరంగా చూస్తే, మున్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం సాధారణంగా రాష్ట్ర లేదా జాతీయ ఎన్నికలతో పోలిస్తే కొద్దిగా తక్కువగా ఉండే ధోరణి కనిపించినా, పట్టణాల్లో స్థానిక సమస్యలు ముదిరినప్పుడు ఓటర్ల చురుకుదనం పెరుగుతుంది. మహిళలు, యువత, మధ్యతరగతి ఓటర్ల భాగస్వామ్యం పెరగడం పట్టణ ఎన్నికలలో ఒక ముఖ్య లక్షణంగా మారింది. స్వయం సహాయక సంఘాలు, కాలనీ సంఘాలు, వృత్తి వర్గాల సమీకరణ కూడా ఓటింగ్ సరళిపై ప్రభావం చూపుతుంది. ప్రధాన పార్టీల అవకాశాలను విశ్లేషించినప్పుడు స్థానిక రాజకీయ సమీకరణలు కీలకంగా మారతాయి. అధికార పార్టీకి పాలనా ప్రయోజనం, అమలు చేసిన సంక్షేమ? అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం కొంత మేర అనుకూల వాతావరణాన్ని కల్పించవచ్చు. అయితే స్థానిక అసంతృప్తి, అభ్యర్థుల ఎంపికపై అసమ్మతి, వర్గపోరు వంటి అంశాలు ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ప్రతిపక్షాలకు ప్రజా అసంతృప్తిని సమీకరించే అవకాశం ఉన్నప్పటికీ, బలమైన స్థానిక నాయకత్వం లేకపోతే అది ఓట్లుగా మారడం సవాలుగా మారుతుంది. చిన్న పార్టీలూ, స్వతంత్ర అభ్యర్థులూ కొన్ని వార్డుల్లో కింగ్‌మేకర్ పాత్ర పోషించే పరిస్థితులు కూడా ఉత్పన్నమవుతాయి. పోలింగ్ రోజున పరిపాలనా యంత్రాంగం పాత్ర అత్యంత కీలకం. స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ కోసం భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ, మైక్రో అబ్జర్వర్లు వంటి చర్యలు అమల్లో ఉంటాయి. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలింగ్ ప్రక్రియ పారదర్శకత పెరిగింది. ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు, సౌకర్యాల కల్పన వంటి చర్యలు పాల్గొనికను పెంచేందుకు దోహద పడుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల విస్తృత ప్రభావాన్ని పరిశీలిస్తే, ఇవి భవిష్యత్తు రాజకీయ ధోరణులకు సూచికలుగా నిలుస్తాయి. పట్టణ ఓటర్ల అభిరుచులు రాష్ట్ర రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. పార్టీలకు ఇది తమ బలాబలాలను అంచనా వేసుకునే అవకాశం కాగా, ప్రజలకు స్థానిక పాలనపై తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచే వేదిక. పోలింగ్ శాతం, వార్డు వారీ ఫలితాలు, ఓట్ల మార్జిన్లు? ఇవి భవిష్యత్తు వ్యూహాల రూపకల్పనకు ఆధారాలుగా మారతాయి. మొత్తంగా చూస్తే, నేటి మున్సిపల్ పోలింగ్ కేవలం ఓటు హక్కు వినియోగం మాత్రమే కాదు; పట్టణ ప్రజాస్వామ్యానికి ఒక పరీక్ష. ప్రధాన పార్టీల వ్యూహాలు, పోల్ మేనేజ్‌మెంట్ సామర్థ్యం, ఓటర్ల చైతన్యం? కలిసి ఈ ఎన్నికల ఫలితాలను నిర్ణయిస్తాయి. స్థానిక సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలు ముందుకు రావడం ద్వారా మున్సిపల్ వ్యవస్థ బలోపేతం అవుతుంది.

ధర్మఘంట

# అవిశ్వాసం తేలేదాకా కుర్చీ ఎక్కను..


ఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. అవిశ్వాస తీర్మానంపై స్పష్టత వచ్చే వచ్చే వరకు లోక్‌సభకు రాకూడదని నిర్ణయం తీసుకున్నారు. మార్చి 9న అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగనుంది. లోక్‌సభ సమావేశాలు ప్రారంభం నుంచి స్పీకర్ ఓంబిర్లా సభ నిర్వహణలో పక్షపాతం చూపిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. లోక్‌సభలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తనపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగి, పరిష్కారం లభించేంత వరకు స్పీకర్ స్థానంలో కూర్చోకూడదని ఓం బిర్లా సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇది తన నైతిక బాధ్యత అని, స్పీకర్ స్థానంపై సందేహాలు వ్యక్తమైనప్పుడు తక్షణం చర్చ జరగాలనే సందేశం ఇవ్వడానికే ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నట్లు లోక్‌సభ సచివాలయ వర్గాలు వెల్లడించాయి. మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ



సహా ఇతర విపక్షాలు ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చాయి. స్పీకర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, ఇటీవల 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(ఞ) కింద ఈ నోటీసును సమర్పించాయి. దీనిపై సుమారు 120 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. తన అభిప్రాయాన్ని మంగళవారం వివిధ పార్టీల నేతలకు, ప్రతిపక్ష నాయకులకు కూడా తెలియజేశారు. ప్రభుత్వం గానీ, ప్రతిపక్షాలు గానీ కోరినా తాను తన నిర్ణయాన్ని మార్చుకోబోనని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ అవిశ్వాస తీర్మానంపై చర్చ బడ్జెట్ సమావేశాల రెండో భాగం తొలి రోజైన మార్చి 9న జరిగే అవకాశం ఉంది. అప్పటివరకు ఓం బిర్లా స్పీకర్ సీటుకు దూరంగా ఉండనున్నారు. పార్లమెంటరీ చరిత్రలో స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాసం ఎప్పుడూ నెగ్గనప్పటికీ, తాజా పరిణామంతో బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.

# నా పుస్తకం స్టేటస్ ఇదే

మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె పుస్తకం ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీపై రాజకీయపరమైన, న్యాయపరమైన దుమారం రేగుతోంది. పార్లమెంటు సమావేశాల్లోనూ ఈ పుస్తకమే హాట్ టాపిక్‌గా మారింది. ఆ బుక్ ఇంకా ప్రచురితం కాలేదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తుండగా, పుస్తకం ఇప్పటికే ప్రచురితమైందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అంటున్నారు. మార్కెట్లో ఆ పుస్తకాన్ని అమ్ముతున్నారని మంగళవారం ఉదయం ఆయన వ్యాఖ్యానించారు. ఈ గందరగోళం నేపథ్యంలో ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తక రచయిత, మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె స్పందించారు. 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదు. అది ప్రీ ఆర్డర్ దశలోనే ఉంది. ప్రచురితం అయిన బుక్, ప్రీ ఆర్డర్ దశలో ఉన్న బుక్ ఒకటి కావు' అంటూ ఎక్స్ వేదికగా పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియా విడుదల చేసిన ప్రకటనను ఆయన రీపోస్ట్ చేశారు. "నా పుస్తకం ప్రస్తుత స్టేటస్ ఇదే" అని ఈ రీపోస్ట్‌లో ఎంఎం నరవణె కామెంట్ పెట్టారు. దీంతో ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని తేటతెల్లమైంది.



**24 గంటల్లో రెండోసారి పెంగ్విన్ వివరణ**

ఎంఎం నరవణె లేదా పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్‌లలో ఎవరో ఒకరు అబద్ధం చెబుతున్నారని మంగళవారం ఉదయం రాహుల్ గాంధీ అన్నారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకాన్ని మార్కెట్లో అమ్ముతున్నారని ఆయన తెలిపారు. దీనికి స్పందనగా, మంగళవారం మళ్లీ పెంగ్విన్ వివరణను విడుదల చేసింది. ఆ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని, అది మార్కెట్‌లో అందుబాటులో లేదని పునరుద్ఘాటించింది. ప్రీ ఆర్డర్ పుస్తకాలు, పబ్లిష్ అయిన పుస్తకాలు ఒకటి కావని తేల్చి చెప్పింది. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ప్రీ ఆర్డర్ దశలోనే ఉందని పెంగ్విన్ స్పష్టం చేసింది. అధికారికంగా విడుదల చేసి, రిటైల్ వేదికల్లో విక్రయానికి సిద్ధంగా ఉంచిన పుస్తకాలను మాత్రమే ప్రచురితమైన వాటిగా పరిగణిస్తారని వెల్లడించింది. ప్రీ ఆర్డర్ అనేది ప్రామాణికమైన పబ్లిషింగ్ పద్ధతి అని, రీడర్లు, రీటైలర్ల నుంచి అడ్వాన్స్ ఆర్డర్లను పొందేందుకు ఈ పద్ధతిని వినియోగిస్తామని పేర్కొంది. పెంగ్విన్ ఈ అంశంపై వివరణను విడుదల చేయడం గత 24 గంటల్లో ఇది రెండోసారి.

**ఈ పుస్తకాన్ని సర్క్యులేట్ చేస్తే కాపీరైట్ ఉల్లంఘన**

ఈ అంశంపై సోమవారం రాత్రి కూడా పెంగ్విన్ ఓ వివరణను విడుదల చేసింది. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ప్రచురణపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు ఆ పుస్తకాన్ని డిజిటల్ రూపంలో కానీ, ప్రింట్ రూపంలో కానీ తాము ప్రచురించలేదని తెలిపింది. ఆ బుక్‌ను ఎక్కడా తాము విడుదల చేయలేదని తేల్చి చెప్పింది. ఒకవేళ ఎవరైనా ఈ పుస్తకంలోని భాగాలను సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తే కాపీరైట్ ఉల్లంఘనకు పాల్పడిన వారు అవుతారని పేర్కొంది.

**ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు**

మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె ప్రచురితం కాని పుస్తకాన్ని సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారనే ఆరోపణతో ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ప్రచురణకు భారత రక్షణ శాఖ నుంచి అనుమతి లభించలేదని, అదే టైటిల్‌తో కూడిన పుస్తకం కాపీని సోషల్ మీడియాలో ఎవరైనా వ్యాప్తి చేస్తే ఊరుకునేది లేదని ఢిల్లీ పోలీసులు సోమవారం హెచ్చరించారు. ఆ పుస్తకం ప్రచురణ కోసం పబ్లిషింగ్ కంపెనీ పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇంకా అధికారిక అనుమతులు మంజూరు కాలేదని తేల్చి చెప్పారు. ఇంకా ప్రచురితం కాని ఆ పుస్తకం పీడీఎఫ్ కాపీలను పలు వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ మార్కెటింగ్ వెబ్‌సైట్లలో ప్రదర్శిస్తున్నారని తాము గుర్తించామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. దీనిపై తమ స్పెషల్ సెల్ కేసును నమోదుచేసుకొని, సమగ్రంగా దర్యాప్తు చేస్తోందన్నారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకాన్ని ప్రచురితం కాకముందే ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారా? ఈ తరహా పుస్తకాల ప్రచురణ కోసం ప్రభుత్వ అనుమతులను పొందాలనే నియమాన్ని ఉల్లంఘించారా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు చెప్పారు.

**బుక్ విడుదలైందని 2023లోనే నరవణె ట్వీట్ : రాహుల్ గాంధీ**

ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం గురించి తాజాగా మంగళవారం ఉదయం రాహుల్ గాంధీ కీలక కామెంట్స్ చేశారు. తన పుస్తకం అందుబాటులోకి వచ్చిందని, చదివి ఎంజాయ్ చేయాలని కోరుతూ స్వయంగా ఎంఎం నరవణె 2023లో ఒక ట్వీట్ చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని చూస్తుంటే పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్, ఎంఎం నరవణెలలో ఎవరో ఒకరు అబద్ధం చెబుతున్నట్లుగా అనిపిస్తోందన్నారు. ఈ ఇద్దరూ నిజం చెప్పే అవకాశమే లేదని రాహుల్ పేర్కొన్నారు. అలాంటప్పుడు ఈ బుక్ అమెజాన్‌లో అందుబాటులో ఉందంటూ, దాన్ని కొనండి అని కోరుతూ గతంలో ఎంఎం నరవణె ఎందుకు ట్వీట్ చేశారని ఆయన ప్రశ్నించారు. తాను పెంగ్విన్ కంటే ఎంఎం నరవణెనే ఎక్కువగా నమ్ముతానని రాహుల్ గాంధీ తెలిపారు. మొత్తం మీద పుస్తకంలో నరవణె రాసిన పలు అంశాలు మోదీ సర్కారును అసౌకర్యానికి గురి చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఈ బుక్‌పై ఎవరు నిజం చెబుతున్నారో మీరే తేల్చాలని మీడియాకు రాహుల్ సూచించారు.

# రూ.3.25 లక్షల కోట్లతో 114 రఫేల్ యుద్ధవిమానాలు

భారత రక్షణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిన రఫేల్ యుద్ధ విమానాలను భారీ సంఖ్యలో కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధమైంది. ఇందుకోసం ఫ్రాన్స్‌తో అతిపెద్ద రక్షణ ఒప్పందం కుదుర్చుకోనుంది. 3 లక్షల 25 వేల కోట్ల వ్యయంతో 114 రఫేల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయనుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఈ నెల 18న భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో ఈ ఒప్పందానికి రక్షణ మంత్రిత్వ శాఖ ఈ వారమే ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఒకవేళ ఈ డీల్ ఖరారైతే దేశ చరిత్రలో అతి పెద్ద రక్షణ ఒప్పందంగా నిలుస్తుంది. అంతేకాకుండా ప్రపంచంలోనే ఫ్రాన్స్ వెలుపల రఫేల్ విమానాలను అత్యధికంగా నిర్వహించే దేశంగా భారత్ అవతరిస్తుంది.

**176కు రఫేల్ విమానాల సంఖ్య**

ఈ కొనుగోలు ఒప్పందంలో 114 రఫేల్ యుద్ధ విమానాల్లో 88 సింగిల్ సీటర్ కాగా, 26 ట్విన్ సీటర్ యుద్ధ విమానాలు ఉన్నాయి. ఈ డీల్‌లో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే దాదాపు 100 విమానాలను భారత్‌లోనే తయారు చేస్తారు. దీనివల్ల అత్యాధునిక 'ఫైటర్ జెట్ టెక్నాలజీ' మన దేశానికి బదిలీ అవుతుంది. మేక్ ఇన్ ఇండియా కల సాకారానికి మరో అడుగు ముందుకు పడుతుంది. వాయుసేన అవసరాల దృష్ట్యా, సుమారు 18 విమానాలను ఫ్రాన్స్ నేరుగా ఫ్లై-అవే కండిషన్‌లో అందజేస్తుంది. భారత్ వద్ద ఇప్పటికే 36 రఫేల్ యుద్ధ విమానాలు ఉన్నాయి. 2024 డిసెంబర్‌లో రఫేల్ జ వేరియంట్ భారత వైమానిక దళంలోకి చేరింది. ఆ తర్వాత 26 నేవల్ వేరియంట్లను భారత్ ఆర్డర్ చేసింది. ఇందులో వీ వెర్షన్ విలువ రూ. 63 వేల కోట్లుగా తెలుస్తోంది. కొత్త యుద్ధ విమానాలు అందుబాటులోకి వస్తే మొత్తం రఫేల్ విమానాల సంఖ్య 176కు పెరుగుతుంది.

**'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ యుద్ధ విమానాలు కీలకం**



పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా గత ఏడాది మే నెలలో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ యుద్ధ విమానాలు కీలకంగా వ్యవహరించాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో రఫేల్ విమానాలు ాజూూా క్షిపణులను ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఇవి సుమారు 250 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న శత్రువుల బంకర్లు లేదా స్థావరాలను అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేయగలవు. రఫేల్ యుద్ధ విమానానికి ఉన్న అత్యంత ముఖ్యమైన రక్షణ వ్యవస్థ స్పెక్ట్రా. ఇది శత్రువుల రాడార్లు, లేజర్లు ,క్షిపణుల నుంచి వచ్చే ముప్పులను ముందే గుర్తిస్తుంది. శత్రువుల రాడార్ సిగ్నల్స్‌ను జామ్ చేయడం ద్వారా విమానం ఎక్కడుందో తెలియకుండా మభ్యపెడుతుంది. దీనివల్ల రఫేల్ శత్రువుల కంటికి చిక్కకుండా దాడులు చేయగలదు. లద్దాఖ్‌లో వాస్తవాధీన రేఖ వెంబడి కూడా రఫేల్ విమానాలను భారత్ గతంలో మోహరించి చైనా కదలికలపై నిఘా పెట్టింది. రఫేల్ యుద్ధ విమానం గగనతలంలోనూ, భూతలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించేందుకు మీటియోర్, హ్యామర్ క్షిపణులను ప్రయోగిస్తుంది. రఫేల్ యుద్ధ విమానం =దీజు2 యాక్టివ్ ఎలక్ట్రానిక్ స్కాన్డ్ అర్రే అనే అధునాతన రాడార్‌ను కలిగి ఉంటుంది. ఇది ఒకేసారి అనేక శత్రు లక్ష్యాలను ట్రాక్ చేయగలదు. ఇది చాలా తక్కువ ఎత్తులో ప్రయాణిస్తున్నప్పుడు కూడా స్పష్టమైన మ్యాపింగ్‌ను అందిస్తుంది. అంతేకాకుండా రఫేల్ ఖీూా అనే టార్గెటింగ్ వ్యవస్థ కలిగి ఉంటుంది. ఇది రాడార్ ఉపయోగించకుండానే శత్రు విమానాలను గుర్తించే ఒక అద్భుతమైన వ్యవస్థ.

**హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు**

రఫేల్ యుద్ధ విమానాల తయారీలో ప్రముఖ సంస్థ అయిన దసో ఏవియేషన్, భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య గత ఏడాది జూన్‌లో నాలుగు చారిత్రాత్మక ఉత్పత్తి బదిలీ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందాల్లో భాగంగా, హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. ఈ తయారీ కేంద్రంలో రఫేల్ యుద్ధ విమానానికి సంబంధించిన కీలకమైన నిర్మాణ భాగాలను తయారు చేస్తారు. ఇక్కడి నుంచి మొదటి ఫ్యూజ్‌లేజ్ విభాగాలు 2028 నాటికి బయటకు వస్తాయని తెలుస్తోంది.

**స్వదేశీ సాంకేతికతపై కూడా దృష్టి**

మరోవైపు, భారత నౌకాదళం కేవలం దిగుమతులపైనే కాకుండా స్వదేశీ సాంకేతికతపై కూడా దృష్టి పెడుతోంది. ఱ=ఱూ ప్రస్తుతం స్వదేశీ 5వ తరం యుద్ధ విమానాలను అభివృద్ధి చేస్తోంది. వీటిని 'ట్విన్-ఇంజిన్ డెక్-బేస్డ్ ఫైటర్స్' (ుజుఱదీఖీ) అని పిలుస్తారు. ఇవి ప్రత్యేకంగా విమాన వాహక నౌకల డెక్ నుంచి పనిచేసేలా రూపొందిస్తున్నారు. వాయుసేన కోసం ాచీజూూ యుద్ధ విమానం ఎలా పనిచేస్తుందో, నౌకాదళం కోసం ుజుఱదీఖీ అలా పనిచేస్తుందని రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. భారత వైమానిక దళానికి ప్రస్తుతం 29 స్క్వాడ్రన్‌లు అందుబాటులో ఉన్నాయి. చైనా, పాకిస్థాన్‌ల నుంచి పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి ఫ్రాన్స్‌తో మెగా డీల్ భారత్‌కు దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక.. 53 మంది మృతి

లిబియా తీరంలో మరో ఘోర ప్రమాదం జరిగింది. వలసదారులు, శరణార్థులతో వెళుతున్న ఒక రబ్బరు బోటు మధ్యధరా సముద్రంలో మునిగిపోవడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) అధికారికంగా ధృవీకరించింది. లిబియాలోని అల్-జావియా నుంచి గురువారం రాత్రి 55 మందితో ఈ బోటు బయలుదేరింది. ప్రయాణం మొదలైన ఆరు గంటల తర్వాత, జువారా తీరానికి సమీపంలో బోటులోకి నీరు చేరి మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో నైజీరియాకు చెందిన ఇద్దరు మహిళలు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో ఒకరు తన భర్తను కోల్పోగా, మరొకరు తన ఇద్దరు పిల్లలను కోల్పోయినట్లు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ఘటన గత గురువారం జరిగినా, ఐఓఎం సోమవారం దీన్ని వెలుగులోకి తెచ్చింది. 2026లో ఇప్పటివరకు మధ్యధరా సముద్రం దాటే ప్రయత్నంలో దాదాపు 500 మంది మరణించడం లేదా గల్లంతవడం జరిగిందని ఐఓఎం తెలిపింది. ముఖ్యంగా శీతాకాలంలో స్మగ్లర్లు నడిపే పడవలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, చాలా సంఘటనలు నమోదు కావడం లేదని పేర్కొంది. 2011లో గడాఫీ మరణం తర్వాత లిబియాలో అస్థిరత పెరిగింది. ఆఫ్రికా దేశాల నుంచి యూరప్ కు వెళ్లే వలసదారులకు ఇది ప్రధాన మార్గంగా మారింది. హింస, దోపిడీ, బలవంతపు చాకిరీ వంటి భయానక పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకే ప్రజలు ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలకు సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో, మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను అరికట్టడంతో పాటు, వలసలకు చట్టబద్ధమైన, సురక్షితమైన మార్గాలను ఏర్పాటు చేయాలని ఐఓఎం అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది.

## అసోంలో 2.4 లక్షల ఓట్లు తొలగింపు..

అసోంలో 2.4 లక్షల ఓట్లను తొలగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త ఓటర్ల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. అసోంలో ఎన్నికల సంఘం స్పెషల్ రివిజన్ (ఎస్ఆర్) నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 126 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్ఆర్ నిర్వహించి తాజా జాబితా విడుదల చేసింది. దీని ప్రకారం రాష్ట్రంలో మొత్తం 2,49,58,139 మంది ఓటర్లున్నారు. ఇంతకుముందు ఉన్న 2,52,01,624 మంది ఓటర్లలోంచి 2,43,485 మందిని తొలగించింది. తాజా జాబితా ప్రకారం అసోంలో 1,24,82,213 మంది పురుష ఓటర్లు, 1,24,75,583 స్త్రీ ఓటర్లు, 343 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. మొదట ఇంటిగ్రేటెడ్ ఓటర్ల జాబితాను గత ఏడాది డిసెంబర్ 27న ప్రకటించారు. అంతకుముందు నవంబర్ 22 నుంచి డిసెంబర్ 20 వరకు ఇంటింటికీ తిరిగి ఓటర్ జాబితా సర్వే నిర్వహించారు. ఇందులో సరైన ధృవపత్రాలు లేని వారు, మరణించిన వారు, అలాగే రెండు లేదా అంతకంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉన్నవారి పేర్లను జాబితా నుంచి తొలగించారు. డిసెంబర్ 27న డ్రాఫ్ట్ ప్రకటించిన తర్వాత మార్పులు, చేర్పులు, అభ్యంతరాలకు ఓటర్లకు జనవరి 22 వరకు సమయమిచ్చారు. ఈ లోపు వచ్చిన ఫిర్యాదులు అన్నీ పరిష్కరించి తాజాగా తుది జాబితా విడుదల చేశారు. వచ్చే మార్చి-ఏప్రిల్‌లో అసోంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఓట్ల విషయంలో ఈసీ కీలకంగా వ్యవహరిస్తోంది.

## ఐఐటీ కాన్పూర్‌కు రూ.13.40 కోట్ల విరాళం

**1976 బ్యాచ్ పూర్వ విద్యార్థుల దాతృత్వం**

**ఐఐటీ కాన్పూర్ 1976 బ్యాచ్‌కు 50 వసంతాలు పూర్తి**

**ఆత్మీయ సమ్మేళనంతో స్వర్ణోత్సవ వేడుకల నిర్వహణ**

**దేశ, విదేశాల నుంచి తిరిగి క్యాంపస్‌కు చేరుకున్న పూర్వ విద్యార్థులు**




ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) కాన్పూర్‌లో 1976 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు తమ కళాశాల పట్ల దాతృత్వం చాటుకున్నారు. ఆ క్యాంపస్‌లో చదివి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా, ఆ పూర్వ విద్యార్థులు స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ క్రమంలోనే తమ కళాశాలకు ఏకంగా రూ. 13.40 కోట్ల విరాళం అందించారు. ప్రస్తుతం ఈ బ్యాచ్‌కు సంబంధించిన వారంతా ఉద్యోగాల రీత్యా దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. తమ 50 ఏళ్ల కిందటి విద్యార్థి జీవితాల జ్ఞాపకాలను గుర్తుచేసుకునేలా తిరిగి అందరూ అక్కడికి చేరుకుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

**భావితరాలను బలోపేతం చేసేలా**

పూర్వ విద్యార్థులు 50 వసంతాల స్వర్ణోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ కార్యక్రమంలో ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్, ప్రొఫెసర్ మణీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ, "ఐఐటీ పూర్వ విద్యార్థులు తాము సాధించిన విజయాలు, పాటించే విలువల పట్ల గర్వంగా ఉంది. ఈ 1976 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం, స్వర్ణోత్సవ వేడుకలు వ్యక్తిగత, వృత్తిపరమైన విజయంగా మాత్రమే పరిగణించం. ఈ కాలేజ్ పట్ల వారి శాశ్వత సంబంధాన్ని కూడా ఇది సూచిస్తుంది. క్యాంపస్ పురోగతి కోసం పాటు పడుతూ, దీనికోసం మద్దతు తెలుపుతున్న వారి నిబద్ధత, భవిష్యత్ తరాల కోసం ఐఐటీ కాన్పూర్ విద్యా, సంస్థాగత వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తుంది" అని ఆయన పూర్వ విద్యార్థులను కొనియాడారు.

**సమన్వయం, సమష్టి కృషితో!**

కాన్పూర్ ఐఐటీ క్యాంపస్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమానికి వితరణ అందించిన విద్యార్థులు తమ సమష్టి కృషి, అందరి సమన్వయాన్ని తెలుపుతూ ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. ఇది తమ బ్యాచ్ పట్ల సమష్టి సహకారం, కృతజ్ఞతా భావం, తమ కళాశాల నిరంతర పురోగతికి దోహదపడాలనే వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ మేరకు స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రొఫెసర్ అమీ కర్కరే కూడా మాట్లాడుతూ, "ఐఐటీ కాన్పూర్‌కు పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం ఎంతో ఉంది. ఇప్పుడు 1976 బ్యాచ్ వారి క్యాంపస్ పట్ల చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధికై వారు చేస్తున్న కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి" అని ఆయన తమ సంతోషం వ్యక్తం చేశారు.

**నేటి తరం విద్యార్థులను ప్రేరేపించేలా!**

ఎక్కడెక్కడో స్థిరపడి, అనూహ్యంగా 50 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకుంటున్న విద్యార్థుల చరిత్రాత్మక ఆత్మీయ సమ్మేళనం ఎంతో ప్రత్యేకమని ప్రొఫెసర్ అమీ కర్కరే అన్నారు. వారికి జీవితాన్నిచ్చిన కళాశాలకు ఉదారమైన సహకారాన్ని అందిస్తున్న వారి అభిమానం బాధ్యతను తెలియజేస్తుందన్నారు. ఈ తరహా ప్రోత్సాహంతో రాబోయే విద్యార్థులకు మరిన్ని అవకాశాలు, అధ్యాపక నైపుణ్యం మరింత మెరుగుపరిచేలా చేస్తాయని ఆయన వివరించారు. నేటి కొత్త తరం విద్యార్థులకు కాలేజ్‌తో అనుసంధానంగా ఉండేందుకు ప్రేరేపిస్తుందని ప్రొఫెసర్ తెలిపారు.

**తరగతి గదిలో సెల్ఫీలు దిగుతూ!**

క్యాంపస్‌ను వీడి 50 సంవత్సరాల తర్వాత, తిరిగి ఇన్‌స్టిట్యూట్‌లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు ముందుగా, తమ తరగతి గదిని వీక్షించారు. అక్కడ తమ జ్ఞాపకాలు, అనుభూతులతో విద్యార్థి జీవితాన్ని మళ్లీ గుర్తు చేసుకున్నారు. ఆ ఆనంద క్షణాల్ని నెమరేసుకునేలా, వారి మొబైల్ ఫోన్లలో సెల్ఫీలు దిగి, జ్ఞాపకాలను పదిలంగా భద్రపరుచుకున్నారు. వారు ఆ కాలేజ్‌లో చదివి 50 ఏళ్లు గడిచిపోయాయని, దీన్ని నమ్మలేకపోతున్నామని అన్నారు. ఐఐటీ కాన్పూర్ తరహా లాంటి క్యాంపస్ మరెక్కడా లేదని వారు భావోద్వేగానికి గురయ్యారు.

**మరో బ్యాచ్ విద్యార్థులూ!**

ఇదే కాలేజ్‌కు చెందిన 1980 బ్యాచ్ విద్యార్థులు కూడా గతేడాది తమ 45వ అపూర్వ సమ్మేళనం సందర్భంగా క్యాంపస్‌లో అభివృద్ధి కార్యకలాపాల కోసం రూ. 4.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. 63 మంది పూర్వ విద్యార్థులు కలిసి వారి ఇన్‌స్టిట్యూట్ నిరంతర పురోగతికి దోహదపడటానికి ఈ డొనేషన్‌తో వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.

# పాలన మీద పట్టు లేదు, పట్టి లేదు

-మొదటిపేజీ తరువాయి

ఇరిగేషన్ శాఖ కేఆర్ఎంబీకి రాసిన లేఖ ఇది.దీని ప్రకారం 664 టిఎంసీలు అంటే 80శాతం నీళ్లు ఏపీ వాడుకున్నది. ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నడని హరీష్ రావు ప్రశ్నించారు.

28 జనవరి నాడు తాత్కాలిక ఒప్పందం 66:34 ప్రకారం దాటి ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు వాడుకున్నదని హరీష్ రావు తెలిపారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం వాటా దాటుతుంది అని కేఆర్ఎంబీకి లేఖ రాసింది.వెంటనే బోర్డు మీటింగ్ పెట్టండి, ఏపీ నీటి దోపిడిని ఆపండి అని ఈఎన్సీ రాసిన లేఖలో ఉంది.28న లేఖ రాసిండు, 31న ఈఎన్సీ రిటైర్ అయ్యారు.ఈఎన్సీ రిటైర్ అయిన తర్వాత వారం రోజుల దాకా పోస్టు నింపలేదు.లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే మనకు ఈఎన్సీ పోస్టు నింపలేదు.వారం రోజుల తర్వాత మీడియా ప్రశ్నిస్తే పోస్టు నింపింది.బోర్డు మెంబర్ ఆయన. ఖాళీ పోస్టు ఎందుకు పెట్టారు.వాటా కుదరలేదా..? మాట కుదరలేదా.. ? వారం రోజులు ఎందుకు ఖాళీగా ఉంచారు.. రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టదా.. ? అని హరీష్ రావు ప్రశ్నించారు.

ఈ వాటర్ ఇయర్‌లో జనవరి 29,2026 నాటికి ఏపీ 664 టీఎంసీలు వాడుకున్నది.టెంపరరీ అగ్రిమెంట్ ప్రకారం ఏపీ 66 శాతమే వాడాలి.కానీ 80 శాతం వాడింది.రేవంత్ రెడ్డి, నీళ్ల మంత్రి గడ్డి పీకుతున్నడా..?చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్లుఉత్తరాలు రాయడం తప్ప ఏం చేస్తున్నారు. ముఖ్యమంత్రి అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ కోసం అడగడు. రేవంత్‌కు గురువు గారు ఉన్నరని భయం. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం కండ్లు మూసుకు ప్రవర్తిస్తున్నదని మండిపడ్డారు. వేసవి వస్తున్నది, తెలంగాణకు నీటి అవసరాలు ఉన్నయి. పంటలకు, పారిశ్రామిక అవసరాలు ఉన్నాయన్నారు.

**రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గురు దక్షిణ చెల్లిస్తున్నడు..**

తెలంగాణ అవసరాలు పట్టించుకునే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా..? తాత్కాలికంగా అయినా మనం 34శాతం వినియోగించుకోవాలి కానీ వినియోగించుకున్నది 20 శాతం వాటా. మన రాష్ట్రానికి 174 టీఎంసీలు వాడుకునేది ఉన్నది. అయినా వినియోగించుకోరు. ఈ రోజుకు కూడా ఏపీ 1.5 టీఎంసీల నీళ్లు తీసుకుపోతున్నది. మన పంటలు ఏం కావాలె. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటల పరిస్థితి ఏం కావాలి. సర్కారు నడుపుతున్నరా..? సర్కస్ నడుపుతున్నరా..? అని ధ్వజమెత్తారు.

కృష్ణా జలాల వినియోగంలో బీఆర్ఎస్ పాలనతో పోల్చితే కాంగ్రెస్ హయాంలో ఎవర్ లోయెస్ట్ వాడుకున్నం అని ఇప్పటికే అనేక సార్లు చెప్పినం. వరుసగా రెండు సంవత్సరాల్లో అతి తక్కువ కృష్ణా జలాలను వినియోగించి రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గురు దక్షిణ చెల్లిస్తున్నడు. ఈ ఏడాది 20 శాతం దాటలేదు. ముఖ్యమంత్రి వైఫల్యానికి ఇది నిదర్శనం . ముఖ్యమంత్రే ఈ రాష్ట్రం పాలిట శాపంగా తయారైండు. హక్కులు కాపాడాల్సిన ముఖ్యమంత్రి హక్కులను కాలరాస్తున్నడని అన్నారు.

**పాలన మీద పట్టు లేదు, పట్టి లేదు..**

పాలన మీద పట్టు లేదు, పట్టి లేదు.. రేవంత్ రెడ్డికి రెండు లేదన్నారు హరీష్ రావు. కేఆర్ఎంబీకి లేఖ రాసి మేం చెప్పిన ఏపీ నీటి వినియోగం వాస్తవం అని ఒప్పుకున్నారు.

ఏపీ అడ్డగోలుగా నీళ్లు వాడుతున్నది అడ్డుకోమని ఇప్పుడు లేఖ రాశారు. మేం ప్రశ్నించినప్పుడే మీరు నిద్ర లేచి బాధ్యతగా వ్యవహరించి ఉంటే తెలంగాణకు ఇంత నష్టం అవుతుండేనా..? అని హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నామమాత్రంగా లేఖ రాయడం తప్ప మీరు చేస్తున్నదేం లేదు. 664 టీఎంసీలు ఏపీ తీసుకుపోయిందని ఈఎన్సీ కేఆర్ఎంబీకి లేఖ రాస్తే, కేఆర్ఎంబీ రాసిన లేఖలో 555 టీఎంసీలు తీసుకుపోయిందని ప్రస్తావించింది. వంద టీఎంసీలు తక్కువ చేసి కేఆర్ఎంబీ చెబుతున్నది అంటే.. అడగాల్సిన రేవంత్ రెడ్డి అడగడు, హక్కులు కాపాడాల్సిన కేఆర్ఎంబీ ఏపీని ప్రశ్నించదు. బీజేపీ ప్రభుత్వం చేతిలో కేఆర్ఎంబీ ఉన్నది. రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేసీఆర్ మీద పడి ఏడ్వడం తప్పిదే..నీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి ఎందుకు మాట్లాడరు..? కేఆర్ఎంబీని ఎందుకు నిలదీయరన్నారు.

**బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..?**

ఆర్ఆర్ టాక్స్ ఎక్కడ బయటకు వస్తదో, స్కాంలు ఎక్కడ బయట పడుతవో అని రేవంత్ మౌనంగా ఉంటరు..? బీజేపీ కూడా అట్లాగే మౌనంగా ఉంటది. బీజేపీ, కాంగ్రెస్ రెండూ కలిసి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని హరీష్ రావు ఆరోపించారు. అడ్డగోలుగా ఏపీకి నీళ్లు తరలిస్తూ తెలంగాణ రైతుల నోళ్లు కొడుతున్నరు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..? రేవంత్, కిషన్ రెడ్డి కలిసి తెలంగాణ గొంతు పిసుకుతారా..? చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉండొచ్చు కానీ రాష్ట్ర హక్కులను ఆంధ్రాకు ఎందుకు రాసిస్తున్నరని ప్రశ్నించిన హరీష్ రావు. బీజేపీ, కాంగ్రెస్ ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే స్పందించి ఏపీ నీళ్ల తరలింపును అడ్డుకోవాలని, క్యారీ ఫార్వర్డ్ విధానంలో పైనున్న శ్రీశైలంలో నీటిని ఆపి పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. త్వరలో కేఆర్ఎంబీ ఆఫీస్‌ను ముట్టడిస్తాం. కేంద్ర మంత్రిని కలుస్తాం. పార్లమెంట్ లో గట్టిగా లేవనెత్తుతాం. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు 16 మంది ఉండి తెలంగాణ హక్కులను కాపాడటంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. 19 ప్లేసుల్లో బీఆర్ఎస్ టెలిమెట్రీలు పెడితే.. మిగతా 9 ప్లేసుల్లో పెట్టడంలో కాంగ్రెస్ ఫెయిల్ అయ్యిందని హరీష్ రావు పేర్కొన్నారు.

# కొత్తజిల్లాల ఆశలపై నీళ్లు


**వరంగల్ :** తెలంగాణలో జిల్లాల పునర్విభజన, ప్రస్తుత జిల్లాల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కీలక వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోబోతోందనే ఉత్కంఠకు సీఎం తెరదించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఏ ఒక్క జిల్లాను కూడా రద్దు చేసే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా భూపాలపల్లి జిల్లా రద్దు అవుతుందనే ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, సెంటిమెంట్లు, ఆయన లక్కీ నంబర్ ఆధారంగానే జిల్లాల విభజన చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ విమర్శిస్తూ వస్తోంది. పరిపాలనా సౌలభ్యం కంటే రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా జిల్లాల ఏర్పాటు జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అయినప్పటికీ, ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఉన్న జిల్లాలను తొలగించడం కంటే, ఉన్నవాటిని పటిష్టం చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న సీఎం, అక్కడి బహిరంగ సభలో జిల్లా ఉనికిపై భరోసా ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎంతో గొప్ప చరిత్ర ఉందని, భూపాలపల్లి ఒక చిన్న కుగ్రామంగా ఉన్న దశ నుంచి నేడు మున్సిపాలిటీగా, జిల్లా కేంద్రంగా ఎదగడం వెనుక ఎందరో కృషి ఉందని రేవంత్ రెడ్డి కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు భూపాలపల్లిని మండల కేంద్రంగా మార్చడం ద్వారానే ఈ ప్రాంత అభివృద్ధికి బీజం పడిందని ఆయన గుర్తు చేశారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తికి పునాది ఇక్కడే పడిందని, ఈ ప్రాంత అభివృద్ధిలో సింగరేణి కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని ఆయన ప్రశంసించారు.జిల్లాల పునర్విభజన లేదా మార్పులపై భవిష్యత్తులో ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి వస్తే, అది ఏకపక్షంగా ఉండదని సీఎం తేల్చిచెప్పారు. ప్రజల అభిప్రాయాలను సేకరించిన తర్వాత,



అసెంబ్లీలో సమగ్రంగా చర్చించి, ప్రతిపక్షాల సూచనలు తీసుకున్న తర్వాతే ముందుకెళ్తామని ప్రకటించారు. రహస్య నిర్ణయాలు లేదా రాజకీయ కుట్రలకు తమ ప్రభుత్వంలో తావులేదని ఆయన కుండబద్దలు కొట్టారు.ప్రభుత్వంపై బురదజల్లేందుకు కొంతమంది కావాలనే జిల్లాల రద్దుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం ఇలాంటి విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మెడికల్ బోర్డు విషయంలో కొందరు చేస్తున్న చిల్లర రాజకీయాలను తిప్పికొడతామని, కార్మికుల వల్లే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఆయన కృతజ్ఞత చాటుకున్నారు. అసత్య ప్రచారాలు చేసే వారిని మోకాళ్లపై కూర్చోబెడతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే శక్తులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో జిల్లాల భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధత వీడిపోయింది. పాలనలో పారదర్శకత, ప్రజాస్వామ్యబద్ధమైన చర్చల ద్వారానే ఏ నిర్ణయమైనా ఉంటుందని చెప్పడం ద్వారా ఆయన ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు. భూపాలపల్లి జిల్లా ఉనికిపై ఆయన ఇచ్చిన హామీ ఆ ప్రాంత ప్రజలకు పెద్ద ఊరటనిచ్చింది.

# తగలబడందా... తగలబెట్టేరా

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో సంభవించిన భారీ అగ్నిప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ ప్రమాదంలో కీలకమైన కేసులకు సంబంధించిన ఆధారాలు, డిజిటల్ సాక్ష్యాలు అగ్నికి ఆహుతయినట్లుగా తెలుస్తోంది. సుమారు రెండు గంటల పాటు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఉదయం వేళ కార్యాలయం పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో, అకస్మాత్తుగా కంప్యూటర్ ల్యాబ్ విభాగం నుంచి మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు ఇతర విభాగాలకు వ్యాపించాయి. దట్టమైన పొగలు భవనం మొత్తాన్ని కమ్మేశాయి. ఈ ప్రమాద సమయంలో లోపల ఉన్న ఒక వ్యక్తికి గాయాలు కాగా, వెంటనే అప్రమత్తమైన సహచరులు బాధితుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద వార్త తెలియగానే డీసీపీ శిల్పవల్లి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అగ్నిమాపక యంత్రాలు మంటలను ఆర్పే ప్రక్రియను ఆమె స్వయంగా పర్యవేక్షించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ వంటి అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే చోట




అగ్నిప్రమాదం జరగడంపై ఆమె అధికారులను ఆరా తీశారు. అసలు మంటలు ఎలా మొదలయ్యాయి? షార్ట్ సర్క్యూట్ కారణమా లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో ప్రాథమిక విచారణ చేపట్టారు.ఈ ప్రమాదంలో అత్యంత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే.. కంప్యూటర్ ల్యాబ్‌లో ఉన్న అనేక కీలకమైన కేసుల డేటా , భౌతిక పత్రాలు కాలి బూడిదయ్యాయి. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన పలు నేరాలకు సంబంధించిన డిజిటల్ సాక్ష్యాలు, ఫోరెన్సిక్ విశ్లేషణలు ఈ ల్యాబ్‌లోనే ఉన్నాయి. సాక్ష్యాలు బుగ్గిపాలు కావడంతో ఆయా కేసుల విచారణపై ఈ ప్రభావం పడే అవకాశం ఉందని న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా ఫోరెన్సిక్ కార్యాలయాల్లో ఫైర్ సేఫ్టీ వ్యవస్థలు పకడ్బందీగా ఉంటాయి. అలాంటిది కంప్యూటర్ ల్యాబ్‌లోనే మంటలు రావడం, కీలక పత్రాలు ఉన్న చోటే ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎవరైనా కావాలనే సాక్ష్యాలను రూపుమాపడానికి ఈ పని చేశారా? అనే కుట్ర కోణం పై పోలీసులు దృష్టి సారించారు. ల్యాబ్‌లోని సీసీటీవీ విజువల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు.క్లూస్ టీమ్ , ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు. కంప్యూటర్లలోని హార్డ్ డిస్కులు ఎంతవరకు దెబ్బతిన్నాయి, వాటి నుంచి డేటాను రికవరీ చేసే అవకాశం ఉందా అనే దానిపై ఐటీ నిపుణుల సలహాలు తీసుకుంటున్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫోరెన్సిక్ నివేదికలు తారుమారైతే నేరస్తులకు మేలు జరుగుతుందనే కోణంలో పోలీసులు అత్యంత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు.

## నేడే పుర పోరు

-మొదటిపేజీ తరువాయి

12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 22,519 మంది అభ్యర్థులు 29,742 నామినేషన్లు వేశారు. అయితే నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత 12,944 మంది బరిలో మిగిలారు. అందులో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది మున్సిపాల్టీలు రెండు కార్పొరేషన్లలో 14 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పన్నెండు మంది కాంగ్రెస్ ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు.

**అవసరమైతే మరుసటి రోజు రీ పోలింగ్**

ఎన్నికల కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు 16,031 బ్యాలెట్ బాక్సులు, 137 స్ట్రాంగ్‌రూమ్‌లు, 136 ఓట్ల లెక్కింపు కేంద్రాల్ని రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. ఎన్నికల నిర్వహణ కోసం742 మంది జోనల్ అధికారులు 279 ఫ్లయింగ్ స్క్వాడ్, 381 స్క్వాడ్‌బృందాలు, 1370 రిటర్నింగ్ అధికారులు, 1547 ఏఆర్ఓలు 9,560 పోలింగ్ అధికారులు, 31,428 మంది సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చారు. పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల కోసం సుమారు 25 వేల మంది పోలీసులను సిద్ధం చేశారు. పోలీసులతో పాటు ఎక్సైజ్, అటవీశాఖ సిబ్బందిని భద్రత కోసం వినియోగిస్తున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. ఎక్కడైనా రీ పోలింగ్ అవసరమైతే మరుసటి రోజు నిర్వహిస్తారు.

ఈ నెల 13వ తేదీ ఉదయం 8 నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. మున్సిపాలిటీల ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నిక కోసం ఈ నెల14న నోటీసు జారీ చేస్తారు. 16న ఉదయం 11 గంటలకు మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు కార్పొరేషన్లలో కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేస్తారు. అదే రోజు మధ్యాహ్నం పన్నెండున్నర గంటలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నిక నిర్వహిస్తారు.

**ఓటరు స్లిప్ డౌన్‌లోడ్ ఇలా చేసుకోండి**

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి మొత్తం 52,17,413 ఓటర్లు వారి ఓటును వినియోగించుకోనున్నారు. రేపు పోలింగ్ కోసం 1,379 ఆర్‌వోలు, 41,773 పోలింగ్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. ఎస్ఈసీ వెబ్‌సైట్, ఎజు-ాూూా యాప్ ద్వారా ఓటరు స్లిప్ డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. పోలింగ్ ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన నంబర్ 9240021456 ను అధికారులు అందుబాటులోకి తెచ్చారు.

**కంట్రోల్‌రూమ్ నుంచి ప్రత్యక్ష పర్యవేక్షణ**

మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100శాతం వెబ్‌కాస్టింగ్ సౌకర్యం కల్పించామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. దీనివల్ల ప్రతి పోలింగ్ కేంద్రాన్ని కంట్రోల్ రూమ్ నుంచి ప్రత్యక్షంగా పర్యవేక్షించే అవకాశం ఉంటుందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ హెచ్చరించారు. రాష్ట్ర బలగాలకు తోడు ఇతర రాష్ట్రాల నుంచి 3వేల మంది పోలీసులను కూడా భద్రత కోసం వినియోగించామని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుంది

-మొదటిపేజీ తరువాయి

పోస్తామన్నారు. తెలంగాణకు ప్రధాని మోదీ ఏమిచ్చారో చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్‌రెడ్డిదా..? లేక కిషన్‌రెడ్డిదా? అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు. 'మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుంది. ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఒక సీటు రాదని మాట్లాడారు. నా పేరు మార్చినా ఎన్ని మాట్లాడినా గెలిచేది బీజేపీనే. తల తోకా లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారు. రేవంత్ రెండేళ్లుగా మాటలతో గడిపారు. రేవంత్ ఏం చేస్తారో చేతల్లో చూపించాలి. ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలి. రేవంత్ చేతగానితనాన్ని బీజేపీ పై రుద్దొద్దు. రేవంత్ ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలి' అని స్పష్టం చేశారు.


## పదవుల పండుగ!



-మొదటిపేజీ తరువాయి


ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే మున్సిపల్ ఎన్నికల కోడ్ రావడంతో పదవుల భర్తీకి బ్రేకులు పడ్డట్లు చెప్పుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులు భర్తీ చేస్తామని చెబుతున్నారట ప్రభుత్వ పెద్దలు.క్యాబినెట్ బెర్తుల కోసం హస్తం పార్టీలో హెవీ కాంపిటేషన్ ఉంది. సామాజిక వర్గాల వారీగా అమాత్య యోగం కోసం పోటీ పడుతున్నారు నేతలు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి గట్టి పట్టుబడుతున్నారు.ఢిల్లీకి వెళ్లి పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నారు. ఇంతలో సీఎం రేవంత్ రెడ్డి పరిగి సభలో చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని మున్సిపల్ శాఖ మంత్రిని చేస్తానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్ ఫ్లోలో అలా మాట్లాడారా లేక రంజిత్‌రెడ్డిని మంత్రి చేయబోతున్నారా అనేది డిస్కషన్ పాయింట్‌గా మారింది.ఈ క్రమంలోనే వలస వచ్చిన నేతలకు కాకుండా..పార్టీలో ముందు నుంచి ఉన్నవారికి గతంలో హామీ ఇచ్చినవారికి అమాత్య పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు నేతలు. ఇక బీసీ వర్గం నుంచి కూడా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేరు ప్రధానంగా చర్చకు వస్తున్నా..విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వంటి వారు పోటీ పడుతున్నారు.ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వం భర్తీ చేయాల్సిన కీలక పదవుల్లో మహిళా కమిషన్ ఒకటి. మహిళా కమిషన్ ఛైర్మన్‌తో పాటు సభ్యులుగా..కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కీలకంగా వ్యవహరించిన మహిళలకే అవకాశం ఇవ్వాలని హస్తం పార్టీ మహిళా నేతలు కోరుతున్నారు. అయితే ఈ పదవిని ప్రస్తుత జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఇవ్వబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది గ్రేటర్ మేయర్ విజయలక్ష్మి పదవీకాలం ముగుస్తుంది. ఆ త్వరాత ఎన్నికల కోడ్ ముగియగానే విజయలక్ష్మికి మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి కట్టబెట్టబోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై మహిళా కాంగ్రెస్ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతగానో కష్టపడిన తమను కాదని వేరే పార్టీలో పదవులు అనుభవించిన వారికి మహిళా కమిషన్ లాంటి కీలక పదవి ఇవ్వడం సరైన పద్ధతి కాదని పార్టీ పెద్దల దగ్గర గోడును వెళ్లబోసుకున్నారట.వాస్తవానికి ఇప్పటివరకు పనిచేసిన మహిళా కమిషన్ ఛైర్మన్ కేవలం ఏడాదిన్నర మాత్రమే పదవిలో కొనసాగారు. కమిషన్ పదవీకాలం ఐదేళ్లు కాగా.. మూడున్నరేళ్లు ఈ పదవిలో ఉన్న సునితా లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో రాజీనామా చేశారు. దీంతో మిగిలిన ఏడాదిన్నర కోసమే నేరెళ్ల శారదకు అవకాశం ఇచ్చారు. ఏడాదిన్నర కాలం కూడా సమర్థవంతంగా పనిచేశారన్న పేరు కూడా తెచ్చుకున్నారు. దీంతో ఆమెకు ఎక్స్‌టెన్షన్ ఖాయమనే అంతా భావించారు.అయితే కేకే కూతురు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి పదవీకాలం ఈ నెల ముగుస్తుండడంతో ఆమెకు మహిళా కమిషన్ ఛైర్మన్ పోస్టు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసమే ఇప్పటివరకు శారదకు ఎక్స్ టెన్షన్ ఇవ్వకుండా..కొత్త వారితో భర్తీ చేయకుండా ఆపారన్న టాక్ నడుస్తోంది. దీనిపై ఒరిజినల్ కాంగ్రెస్ మహిళా నేతల్లో అసహనం వ్యక్తం అవుతోంది.డిమాండ్లు, అభ్యంతరాలు, ఆశావహులు ఈక్వేషన్స్ ఎలా ఉన్నా..మార్చి ఫస్ట్ వీక్‌లో కాంగ్రెస్ పార్టీలో పదవుల పందేరం మాత్రం పక్కా అన్న టాక్ వినిపిస్తోంది. అయితే పదవుల పందేరంలో ఒరిజినల్ కాంగ్రెస్ వర్సెస్ కొత్త కాంగ్రెస్ నేతల్లో ఎవరి ఆశలు నెరవెరుతాయో చూడాలి మరి.

# కొండాపూర్‌లో రూ.700 కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా



**హైదరాబాద్ :** హైడ్రా హైదరాబాద్‌లో కబ్జాదారుల ఆట కట్టిస్తోంది. ఈ క్రమంలో కొండాపూర్ పరిధిలోని రూ.700 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. నగరంలోని కొండాపూర్ ప్రాంతంలో అక్రమ కబ్జాకు గురైన భారీ విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. రూ.700 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను హైడ్రా అధికారులు విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు. శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం నుంచి మదీనగూడకు వెళ్లే మార్గంలో హైడ్రా కీలక ఆపరేషన్ నిర్వహించింది. సుమా రు ఏడు వందల కోట్ల విలువైన ఈ భూమిని కబ్జాదారుల నుంచి విడిపించి హైడ్రా స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి అప్పగించింది. స్థానిక జంగమోనికుంటకు సంబంధించిన 4 ఎకరాల భూమిని కొందరు కబ్జాదారులు ఆక్రమించారు. ఆ నీటి కుంటను మట్టితో పూడ్చి ప్లాట్లుగా మార్చి విక్రయం చడానికి సన్నద్ధమయ్యారు. ఈ అక్రమాలపై రెవెన్యూ అధికా రులకు ఫిర్యాదులు అందడంతో, వారు కబ్జాదారులపై కేసులు నమోదు చేశారు. ప్రజల ఫిర్యాదులతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు ఆ విలువైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని కుంట చుట్టూ ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించారు. నగరంలోని ప్రధాన నాలాలపై ఉన్న ఆక్రమణలను తొలగించడం ద్వారా వర్షాకాలంలో నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టింది.ఇటీవల గండిపేట మండలం, నార్సింగ్ విలేజ్, అరుణోదయ హౌసింగ్ సొసైటీలోని పార్కును కబ్జాల చెర నుంచి హైడ్రా కాపాడింది. నార్సింగ్ చౌరస్తాలో 3 వేల గజాల పార్కు భూమిని హైడ్రా స్వాధీనం చేసుకుంది. ఆ భూమి విలువ రూ. 60 కోట్ల విలువ ఉంటుందని అధికారులు తెలిపారు.హైదరాబాద్ నగరంలోని ప్రకృతి వనరులను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వ్యవస్థ హైడ్రా. జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులను రక్షించడం, చెరువులు, కుంటలు, నాలాలను కబ్జాల నుండి విముక్తి చేయడం, విపత్తు నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 'హైడ్రా'ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. గతంలో ఉన్న డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగానికి మరిన్ని అదనపు అధికారాలను కల్పిస్తూ హైడ్రా ద్వారా కబ్జాదారులకు పని పడుతోంది. ముఖ్యంగా నగరం చుట్టూ ఉన్న చెరువుల ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించి, భవిష్యత్తులో వరద ముప్పును తగ్గించాలని అనేది దీని ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వ భూములను కాపాడటంతో పాటు, అత్యవసర సమయాల్లో విపత్తుల నుంచి నగర ప్రజలను కాపాడేందుకు హైడ్రాకు ప్రభుత్వం అధికారాలు ఇచ్చింది. గండిపేట, హిమాయత్ సాగర్: జంట జలాశయాల పరిధిలోని క్యాచ్‌మెంట్ ఏరియాల్లో నిర్మించిన విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లను, అక్రమ కట్టడాలను హైడ్రా సిబ్బంది తొలగించి ప్రభుత్వ భూములను కాపాడారు. అమీన్‌పూర్ చెరువు: అత్యంత వివాదాస్పదమైన అమీన్‌పూర్ చెరువు సమీపంలోని ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి విడిపించి, అక్కడ వెలిసిన భారీ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. మాదాపూర్, శేరిలింగంపల్లి: ఐటీ కారిడార్‌లోని విలువైన చెరువు శిఖం భూముల్లో నిర్మించిన అపార్ట్‌మెంట్ గోడలు, షెడ్లను తొలగించి కుంటలను సైతం హైడ్రా పునరుద్ధరించింది

# 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్



**హైదరాబాద్ :** తెలంగాణలో దాదాపు 2 నెలలుగా సాగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. ప్రచార గడువు ముగియడంతో.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఎన్నికల మైకులు బంద్ అయ్యాయి. ఈనెల 11వ తేదీన రాష్ట్రంలోని 7 కార్పొరేషన్లలో 414 వార్డు డివిజన్లకు.. 116 మున్సిపాలిటీల్లోని 2582 వార్డులకు పోలింగ్ నిర్వహించను న్నారు. మొత్తం పార్టీలు, ఇండిపెండెంట్లు కలిపి.. 12,930 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇక ఈ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం.. 8,203 పోలింగ్ కేంద్రాలను రెడీ చేసింది. మొత్తం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి 52 లక్షలకు పైగా ఓటర్లు ఓటు వేయనున్నారు. ఈనెల 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఈనెల 14వ తేదీన మేయర్, ఛైర్‌పర్సన్ల ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక ఈనెల 16వ తేదీన ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.7 నగరపాలి కలు, 116 పురపాలికలు కలిపి మొత్తం 123 మున్సిపల్, కార్పొరేషన్ల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఇక ఈ ఎన్నికల్లో మొత్తం 52,43,023 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించేం దుకు సిద్ధం అయ్యారు. వీరిలో 25,62,639 మంది పురుష ఓటర్లు కాగా.. మహిళా ఓటర్లు 26,80,014 మంది ఉన్నారు. సాధారణంగా ఏ ఎన్నికల్లో అయినా మహిళల కంటే పురుషుల ఓటర్ల సంఖ్య అధికంగా ఉంటుంది. కానీ ఈ ఎన్నికల్లో మాత్రం పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఉండటం విశేషం. పురుషులు, మహిళలు మాత్రమే కాకుండా మరో 640 మంది ట్రాన్స్‌జెండర్లు కూడా ఈ ఎన్నికల్లో తమ ఓటును వేయనున్నారు.మరోవైపు.. ఈ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ మున్సిపల్ ఎన్నికల కోసం ఏకంగా 16,031 బ్యాలెట్ బాక్స్‌లను రెడీ చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. వీరితోపాటు 1,547 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లను ఏర్పాటు చేశారు.క్షేత్రస్థాయి పర్యవేక్షణ కోసం 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు.. 31,428 మంది ఇతర సిబ్బంది మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత.. బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరచడానికి 137 స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కింపు కోసం 136 కౌంటింగ్ కేంద్రాలను కూడా సిద్ధం చేశారు. మరోవైపు.. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేసింది.సుమారు 25 వేల మంది పోలీసులతో రాష్ట్రవ్యాప్తంగా నిఘాను ఏర్పాటు చేశారు. మరీ ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల వద్ద అదనపు బలగాలను మోహరించనున్నారు. పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతీ పోలింగ్ స్టేషన్ వద్ద వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. దీంతో ఎన్నికల సంఘం అధికారులు స్వయంగా పోలింగ్ జరుగుతున్న తీరును పర్యవేక్షించవచ్చు. ఈ ఎన్నికల్లో మొత్తం 12,993 మంది అభ్యర్థులు.. కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్ ముగిసిన తర్వాత.. ఓట్ల లెక్కింపును ఫిబ్రవరి 13వ తేదీన చేపట్టి.. అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. ఆ తర్వాత ఫిబ్రవరి 14వ తేదీన కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్లతో పాటు.. మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్, డిప్యూటీ ఛైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియను చేపట్టనున్నారు. ఆ తర్వాత ఫిబ్రవరి 16వ తేదీన కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారంతోపాటు.. ప్రత్యేక సమావేశం నిర్వహిం చనున్నారు. దీంతో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది. మరోవైపు.. ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర నేతలతోపా టు.. జాతీయ నేతలు కూడా కాంగ్రెస్, బీజేపీ పార్టీ అభ్యర్థుల తరపున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో గత కొన్ని రోజులుగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పుడు ప్రచారం ముగియడంతో అంతా నిశ్శబ్దంగా ఉంది. ఈనెల 11వ తేదీన జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి ఓటు వేసి.. పట్టం కడతారనేది తెలియాలంటే ఈనెల 13వ తేదీ వరకు వేచిచూడాల్సిందే.

## కాంగ్రెస్ పార్టీకి మీరు ఓటు వేయండి.. పదిమందితో వేయించండి



**వనపర్తి :** ప్రస్తుతం జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రతి ఒక్కరు ఓటు వేసి, మరో 10 మందితో ఓటు వేయించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సతీమణి శారద రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి పట్టణంలోని 31వ వార్డులో ఆమె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి విజయలక్ష్మి రాధాకృష్ణ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.ఇంటింటి ప్రచారానికి వెళ్లిన శారద రెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు.నుదటన తిలకం దిద్ది శాలువాలతో సత్కరించి తప్పకుండా హస్తం గుర్తుకే తమ ఓటు వేస్తామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలల ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి మహిళలకు వెన్నుదన్నుగా నిలిచిందన్నారు.మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇల్లు.మహిళా పేరున్నే రేషన్ కార్డులుమహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.మహిళలకు వడ్డీ లేని రుణాలు. గ్రామాలలో, మండలలలోజిల్లా కేంద్రంలోనూ మహిళా సమైక్యలకు నూతన భవనాల నిర్మాణాలు.క్యాంటీన్ లో ఏర్పాటు.డీజిల్ బంకులు ఏర్పాటు.పాఠశాల విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు తయారీని మహిళలకు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే వనపర్తి పట్టణం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని ఆమె చెప్పారు.రానున్న కాలంలోనూ వనపర్తి అన్ని రంగాలలో ముందు ఉండాలంటే మనం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను తప్పకుండా గెలిపించాలని ఆమె సూచించారు.31 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన విజయలక్ష్మి ని కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డులోని అన్ని సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని శారదా రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు పటిష్టమైన భారీ పోలీసు భద్రత

**వనపర్తి :** జిల్లాలోని 5- మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అత్యంత పటిష్టమైన భద్రత ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, , తెలిపారు. వనపర్తి పిబ్రవరి-10: అదనపు ఎస్పీ, డిస్పీలు ప్రత్యేక పోలీసు బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛయుత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని, ఆయా మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుంది ఆమె అన్నారు. 5-మున్సిపాలిటీలలో 80-వార్డులకు గానూ 191-కేంద్రాలు, జరుగనున్నాయని అన్నారు. ఇందులో 67-సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్ గుర్తించి ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యతని విధుల్లో ఉన్న సిబ్బంది ప్రతి నిమిషం జిల్లావ్యాప్తంగా పోలీసుల కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పూర్తి రక్షణతో పాటు 163 ఃఔూ (144 సెక్షన్) ను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.పోలింగ్ రోజు ఎన్నికల సరళి కై జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎలక్షన్ సెల్ ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా బృందాలు, మొబైల్ పెట్రోలింగ్, చెక్‌పోస్టులు నిరంతరం పనిచేస్తున్నాయి, శాంతియుత ఎన్నికలు భద్రమైన ప్రజాస్వామ్యం లక్ష్యంగా పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ గారు తెలిపారు. ఓటర్ల మనసు గెలిచి ఎన్నికల బరిలో గెలవాలి అన్నారు అంతేకానీ ఉచితాలు, బహుమతులు, డబ్బు మద్యం లాంటి వాటితో ఓటర్లను ప్రలోభాలకు గురిచెయొద్దని, అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడినా, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, 123 కేసులు నమోదు చేసి, 432- మందిని సత్ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం అక్రమ రవాణాపై జిల్లాలో విలువైన 425 లీటర్ల మద్యం సీజ్ చేశాం అన్నారు.

## చివరి నిమిషంలో నోట్ల పంపిణీ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు .. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చాలా ఖరీదుగా మారాయి అనేది అర్థం అవుతోంది. పార్టీలు, అభ్యర్థులు అని తేడా లేకుండా.. డబ్బు, మద్యం, మాంసం, బహుమతులు, బంగారం, వెండిని ఓటర్లకు పంచుతూ.. వారిని ప్రసన్నం చేసుకుంటున్నారు. ఖరీదైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు.. ఎలాగైనా కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా గెలిచి.. ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు.మరీ ముఖ్యంగా హైదరాబాద్ నగర శివార్లలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న మున్సిపాలిటీల్లో ఓట్లను రాబట్టుకునేందుకు అభ్యర్థులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటుకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బిజినెస్ జోరుగా జరిగే పరిధిలో కౌన్సిలర్ పదవి కోసం అభ్యర్థులు కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. అది చూసి ఓటర్లే కాకుండా యావత్ రాష్ట్ర ప్రజలు కూడా ఆశ్చర్యంలో మునిగిపోతున్నారు.

## మక్తల్ బీజేపీ అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక రద్దు

**మహబూబ్ నగర్ :** మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతి రాజకీయంగా దుమారం రేపుతోంది. సోమవారం రాత్రి మహదేవప్ప ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. బీజేపీ అభ్యర్థి ఆత్మహత్యతో మక్తల్ 6వ వార్డు ఎన్నిక రద్దు చేశారు. మహదేవప్ప మృతిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరగనున్నాయి.మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మరణం ఆత్మహత్య కాదని, అది కాంగ్రెస్ పార్టీ చేసిన రాజకీయ హత్య అని బండి సంజయ్ ఆరోపించారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు, అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ అరాచకాలను ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలదని, తమ సహనాన్ని పిరికితనంగా భావించవద్దని హెచ్చరించారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీని ప్రజలు రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుందని, ఈ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులు దగ్గరపడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.మక్తల్ బీజేపీ అభ్యర్తి మహదేవప్ప మృతి ఘటనపై నిష్పాక్షిక విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీజేపీ అభ్యర్థి చావుకు కారకులైన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు. బీజేపీ నాయకత్వం ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. బీజేపీ నేత మహదేవప్ప కుటుంబాన్ని పరామర్శించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఇప్పటికే బయలుదేరి వెళ్లారు.మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్యపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహదేవప్ప బలవన్మరణం కేవలం ఆత్మహత్య కాదని, కాంగ్రెస్ పార్టీ అహంకారపూరిత రాజకీయాలు, మాఫియా బెదిరింపుల వల్ల జరిగిన దారుణమని ఆయన ఆరోపించారు. స్థానిక మంత్రి వాకిటి శ్రీహరి, ఆయన అనుచరుల వేధింపులు భరించలేకే మహదేవప్ప ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపణలు వస్తున్నాయని, అధికార మత్తులో కాంగ్రెస్ నేతలు ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని ఆయన మండిపడ్డారు.

**మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్**

ఓ వ్యక్తి ప్రాణం పోవడానికి కారణమైన మంత్రి వాకిటి శ్రీహరిని తక్షణమే తెలంగాణ కేబినెట్ నుంచి తొలగించాలని, ఆయన్ను వెంటనే అరెస్ట్ చేయాలని రామచందర్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో బీజేపీ కార్యకర్తల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉండి పోరాటం కొనసాగిస్తుందని రామచందర్ రావు స్పష్టం చేశారు.

## 61మున్సిపల్ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి



**కరీంనగర్ :** జిల్లాలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలకు నేడు నిర్వహించనున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా కరీంనగర్ జిల్లాలో పోలింగ్ జరగనున్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా చొప్పదండి మున్సిపాలిటీకి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు. చొప్పదండిలో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ధర్మఘంట

# కివీ రోజుకు ఒక్కటి తింటే.. ఆసుపత్రిని మర్చిపోండి!



ప్రతిరోజూ పండ్లు, కూరగాయలు తినడం వల్ల మీ ఆరోగ్యం మెరుగుపడుతుందని వైద్యులు చెప్పడం మీరు తరచుగా వినే ఉంటారు. ఈ రకమైన ఆహారం తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. కొలెస్ట్రాల్ సమస్యలు మెరుగుపడతాయి. ఆరోగ్యకరమైన పండ్లలో కివీ కూడా ఒకటి. ఈ పండు రోజుకు ఒక్కటి తింటే చాలు.. డాక్టర్‌కి గుడ్ బై చెప్పొచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కివి పండు చాలా మందికి నచ్చకపోయినా, ఇది పోషకాలతో నిండి ఉంటుంది. చూసేందుకు చిన్నగా ఉన్నప్పటికీ, ఇందులో విటమిన్ సి, ఫైబర్, ఫోలేట్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ మన రోగనిరోధక శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ఆకుపచ్చ కివి పండు పోషకాలతో నిండి ఉంటుంది. యూరోపియన్ కమిషన్ ఇటీవల ఆకుపచ్చ కివి పండుపై ప్రత్యేక వ్యాఖ్యలు చేసింది. జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించే లక్షణాల కారణంగా ఇది ప్రేగు కదలికలను సాధారణీకరించడంలో సహాయపడే మొదటి పండు. సరైన మొత్తంలో కివి తినడం వల్ల ప్రేగు కదలికలను సులభతరం చేస్తుందని చెప్పారు. యూరోపియన్ యూనియన్ నిబంధనల ప్రకారం, రోజుకు దాదాపు 200 గ్రాముల ఆకుపచ్చ కివి పండ్లను తీసుకోవడం మంచిది. అంటే రెండు పెద్ద కివి పండ్లు తింటే సరిపోతుంది. సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా కివి పండ్లను తీసుకోవడం వల్ల ప్రేగులు సజావుగా పనిచేయడానికి సహాయపడుతుంది. కివి పండులో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. కరగని ఫైబర్ మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. అదనంగా, కివిలోని సహజ చక్కెరలు, నీటి శాతం పేగులను సున్నితంగా ప్రేరేపిస్తుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే ఇది మందుల తీవ్రమైన దుష్ప్రభావాలు లేకుండా సహజంగా పనిచేస్తుంది.చాలా కాలంగా మలబద్ధకంతో బాధపడుతున్న వారికి కివి పండు ఒక గొప్ప ఔషధం.

## ఆ పప్పులు ఎడా పెడా తినేస్తున్నారా?




వారంలో రెండు సార్లు అయినా పప్పును చేసుకుని తింటాము. అయితే, ఇది ఆరోగ్యానికి మంచిదో కాదో అని కొంచం కూడా ఆలోచించకుండా తినేస్తాము. ఇక కొందరైతే అదే పనిగా చేసుకుని తింటూనే ఉంటారు. మన ఆరోగ్యానికి కొన్ని రకాల పప్పులు మంచివి కావని అంటున్నారు. పప్పు దినుసులను మనం సరిగ్గా ఉండకపోతే జీర్ణం కాదు. ఆ తర్వాత జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే, గ్యాస్ సమస్యలు కూడా ఎక్కువతాయి. తిన్నది జీర్ణం కాక ఆ తర్వాత హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతుంటారు. మసూర్ పప్పు అంటే ఎర్ర పప్పు. చాలా మంది దీనిని టమాటలతో కలిపి వండుతారు. దీనిని తిన్నా కూడా ఎలాంటి గ్యాస్ సమస్యలు రావని నిపుణులు చెబుతున్నారు. ఇది మిగతా పప్పుల కంటే ఇది చాలా బెటర్.మనం తినే అన్ని పప్పుల్లో పెసర పప్పు చాలా మంచిది. దీనిలో మన శరీరానికి కావాల్సిన పోషకాలు ఉన్నాయి. అలాగే, వీటిని తిన్న వెంటనే అవి జీర్ణ మవుతాయి. కాబట్టి, ఇదే మంచిదని నిపుణులు కూడా చెబుతున్నారు.మినప పప్పు కూడా మన జీర్ణవ్యవస్థను దెబ్బ తీస్తుంది. ఇది యాసిడ్ ఉత్పత్తి చేసి సరిగా జీర్ణం కానివ్వదు. ఆ తర్వాత అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, దీనిని అతిగా తినకండి. కంది పప్పును వారంలో నాలుగు సార్లు తినే వాళ్ళు కూడా ఉంటారు. అలాంటి వాళ్లు ఇక నుంచి తినే తప్పుడు జాగ్రత్త. ఎందుకంటే, ఇది గ్యాస్ సమస్యలను పెంచుతుంది. ఇంకా కడుపును కూడా ఇబ్బంది పెడుతుంది.

## నల్ల పసుపును ఎప్పుడైనా తిన్నారా?



ప్రతి వంటగదిలో ఉపయోగించే పసుపు ఆహారం రంగును మార్చడమే కాకుండా, శరీరానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. దీనిలో ఉన్న యాంటీమైక్రోబయల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు చర్మం నుండి గుండె వరకు ప్రతిదీ ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. మీరు ఎప్పుడైనా నల్ల పసుపు గురించి విన్నారా? ప్రతి వంటగదిలో ఉపయోగించే పసుపు ఆహారం రంగును మార్చడమే కాకుండా, శరీరానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. దీనిలో ఉన్న యాంటీమైక్రోబయల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు చర్మం నుండి గుండె వరకు ప్రతిదీ ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. నల్ల పసుపు, కుర్కుమా కాసియా లేదా నల్ల పసుపు అని కూడా పిలుస్తారు. ఇది ఔషధ గుణాలతో కూడిన మొక్క. దీని లోపలి రంగు ముదురు నీలం లేదా నలుపు. దీనిని సుగంధ ద్రవ్యంగా ఉపయోగించరు. కానీ, వివిధ వ్యాధుల ఉపశమనం కోసం ఉపయోగిస్తారు. దీని వాసన పసుపు పసుపు కంటే బలంగా ఉంటుంది. దాని రుచి కొద్దిగా చేదుగా ఉంటుంది. అందుకే దీనిని వంటలో ఉపయోగించరు. పసుపులో కర్కుమిన్ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో సమృద్ధిగా ఉంటుంది. అయితే, నల్ల పసుపులో కర్కుమిన్ పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. కానీ ముఖ్యమైన నూనెలు, కర్పూరం, ఫినోలిక్ సమ్మేళనాలు వంటి అంశాలు ఇందులో కనిపిస్తాయి. ఇవి గృహ నివారణలలో చాలా సహాయకారిగా ఉంటాయి. యాంటీమైక్రోబయల్ లక్షణాలు: నల్ల పసుపులో ఉండే యాంటీమైక్రోబయల్ లక్షణాలు శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, గాయాలను నయం చేయడానికి సహాయపడతాయి.

## ఆచితూచి తిన్నా బరువు పెరుగుతున్నారా?



ఆచితూచి తిన్నాసరే చాలా మంది బరువు మాత్రం ఏమాత్రం తగ్గరు. పైగా ఇంకా పెరుగుతూనే ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వ్యక్తులు సాధారణంగా వారి ఆహారంపై ఎక్కువ నియంత్రణ కలిగి ఉంటారు. కానీ వారి బరువు నియంత్రణలో ఉండదు. లావుగా అవుతామనే భయంతో తక్కువ తినే వారిని మీరు చూసే ఉంటారు. అంత ఆచితూచి తిన్నాసరే వారి బరువు మాత్రం ఏమాత్రం తగ్గదు. పైగా ఇంకా పెరుగుతూనే ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వ్యక్తులు సాధారణంగా వారి ఆహారంపై ఎక్కువ నియంత్రణ కలిగి ఉంటారు. కానీ వారి బరువు నియంత్రణలో ఉండదు. మీకూ ఇలాంటి సమస్య ఉంటే దానిని అంత తేలికగా తీసుకోకండి. ఇది శరీరంలోని కొన్ని వ్యాధుల లక్షణం కావచ్చు. అంతే కాదు ఇది జీవక్రియకు నేరుగా సంబంధించినది కావచ్చు. రాజీవ్ గాంధీ హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అజిత్ జైన్ ఏం చెబుతున్నారంటే.. తక్కువ ఆహారం తీసుకున్న తర్వాత కూడా బరువు పెరగడం చాలా మందిలో కనిపించే సాధారణ సమస్య. ఇది 40 ఏళ్ల తర్వాత ప్రత్యేకంగా కనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం జీవక్రియ నెమ్మదిగా జరగడం. దీంతో శరీరం కేలరీలు బర్న్ చేయడానికి పట్టే సమయం చాలా నెమ్మదిస్తుంది. అందుకే తక్కువ తిన్న తర్వాత కూడా శరీర బరువు పెరుగుతుంది. కాబట్టి ఏమి తిన్నా, శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. ఇది ఊబకాయం, బరువు పెరగడానికి దారితీస్తుంది. ఆహారం తీసుకోవడం తగ్గించినప్పటికీ బరువు పెరగడానికి మరో ప్రధాన కారణం హార్మోన్ల అసమతుల్యత. ఇటువంటి సమస్యలు మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయి. సాధారణంగా ఖఊూా, రుతువిరతి, గర్భం తర్వాత సంభవించే హార్మోన్ల మార్పుల వల్ల బరువు పెరగవచ్చు. 40 ఏళ్ల తర్వాత ఈ సమస్యలు సర్వసాధారణం అవుతాయి. వయస్సు పెరిగే కొద్దీ బరువు కూడా పెరుగుతుంది. సాధారణంగా కొంతమంది ఆహారం సరిగ్గా తీసుకోరు. అంటే వారు అవసరమైన దానికంటే తక్కువ తింటారు లేదా ఎక్కువసేపు ఆకలితో ఉంటారు. అలాంటి సందర్భాలలో శరీరం కొవ్వును కాల్చదు. దీంతో దానిని నిల్వ చేయడం ప్రారంభిస్తుంది. కాబట్టి ఈ రకమైన అలవాట్లు బరువు పెరగడానికి దారితీస్తాయి. అలాగే, స్టెరాయిడ్ మందులు తీసుకునే వారిలో ఈ రకమైన సమస్య కనిపిస్తుంది.

## బాడీలో ఈ మార్పులు కనిపిస్తే వెంటనే మందు మానేయండి..



మనం తాగే ప్రతి మద్యం చుక్కా లివర్‌పై గాయంలా మారుతుందని మీకు తెలుసా..? రాత్రి తాగిన మద్యం ప్రభావం ఉదయం పూట మీ శరీరంలో కొన్ని ప్రత్యేక లక్షణాల రూపంలో కనిపిస్తుంది. ఆ సంకేతాలను నిర్లక్ష్యం చేస్తే, అది కాలేయ వైఫల్యానికి దారితీసే ప్రమాదం ఉంది.మద్యం సేవించడం అనేది ఈ రోజుల్లో ఒక సరదాగా మారిపోయింది. కానీ అది కాలేయంపై చూపే ప్రభావం మాత్రం అత్యంత భయంకరమైనది. అధికంగా మద్యం తాగడం వల్ల కాలేయంపై మచ్చలు ఏర్పడతాయి. ఇవి ఒకరకమైన గాయాల వంటివి, వీటినే వైద్య పరిభాషలో లివర్ సిర్రోసిస్ అంటారు. మీరు తక్కువ మొత్తంలో తాగినా, అప్పుడప్పుడు తాగినా అది కాలేయానికి హానికరమే. ముఖ్యంగా శరీరంలో ఈ మూడు మార్పులు కనిపిస్తే.. మీ కాలేయం ప్రమాదంలో ఉందని అర్థం. రాత్రి కొంచెం మద్యం తాగినప్పటికీ, ఉదయం నిద్రలేవగానే తల విపరీతమైన బరువుగా అనిపించడం, ఒంట్లో అస్సలు శక్తి లేకపోవడం వంటివి జరిగితే అది హెచ్చరికగా భావించాలి. ఏ పని చేయాలని అనిపించకపోవడం, నిరంతరం శరీర నొప్పులు, వికారం లేదా వాంతులు వచ్చే సూచనలు కనిపిస్తాయి. ఇవి ప్రారంభ కాలేయ వైఫల్యం సంకేతాలు. మీ కాలేయం విషతుల్యమైన ఆల్కహాల్‌ను క్లీన్ చేయడానికి చాలా కష్టపడుతోందని దీని అర్థం. మద్యం మీ జీర్ణవ్యవస్థను పూర్తిగా దెబ్బతీస్తుంది. ఆహారం సరిగ్గా అరగకపోవడం వంటి సమస్యలు తరచుగా ఎదురవుతుంటే జాగ్రత్త పడాలి. కడుపు నొప్పి, కడుపులో గ్యాస్ పట్టేసినట్లు భారంగా అనిపించడం, తరచుగా త్రేన్పులు రావడం వంటి లక్షణాలు ఉంటాయి. జీర్ణవ్యవస్థ దెబ్బతినడం వల్ల కాలేయం తన పనితీరును నెమ్మదిస్తుంది. ఈ దశలోనూ మద్యం మానకపోతే పరిస్థితి విషమించవచ్చు. మద్యం సేవించడం వల్ల గాఢ నిద్ర పడుతుందని చాలామంది భ్రమపడుతుంటారు. కానీ వాస్తవానికి అది నిద్రను నాశనం చేస్తుంది. రాత్రిపూట తరచుగా నిద్ర భంగం కలగడం, గాఢ నిద్ర లేకపోవడం వల్ల ఉదయం నీరసంగా అనిపించడం. ఒకవేళ మీకు మద్యం తాగకుండా నిద్ర పట్టడం లేదంటే, మీరు ఆల్కహాల్‌కు బానిసయ్యారని అర్థం. ఇది కాలేయంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది.

## బిజినెస్

### ఎయిర్‌లైన్ కంపెనీల నష్టాలు రూ. 5,290 కోట్లు



గత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానయాన సంస్థలు మొత్తం రూ. 5,289.73 కోట్ల నష్టాలను నమోదు చేశాయని ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో ఎయిర్ ఇండియా గ్రూప్ మాత్రమే రూ.9,808.12 కోట్ల నష్టాలను చూసిందని అధికారిక గణాంకాలు వెల్లడించాయి. దేశంలోని మొత్తం 11 ఆపరేటర్లలో, ఇండిగో, బ్లూ డార్ట్, స్టార్ ఎయిర్, ఇండియావన్ ఎయిర్ సంస్థలు మాత్రమే లాభాలను చూశాయి. పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ సోమవారం రాజ్యసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో దీనికి సంబంధించిన డేటాను అందించారు. దీని ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వరుసగా రూ.3,975.75 కోట్లు, రూ. 5,832.37 కోట్ల నష్టాన్ని నమోదు చేయగా, అకాసా ఎయిర్ రూ. 1,986.25 కోట్ల నష్టాన్ని ప్రకటించింది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన అలయన్స్ ఎయిర్ రూ.691.12 కోట్లు నష్టపోగా, స్పైస్‌జెట్ నష్టం రూ. 55.67 కోట్లుగా ఉంది. ఇతర ఎయిర్‌లైన్స్‌లో ఫ్లై91 (రూ. 67.65 కోట్లు), క్విక్‌జెట్ కార్గో (రూ. 1.34 కోట్లు) నష్టపోయాయి. అయితే, ఇండిగో రూ. 7,253.30 కోట్ల లాభాన్ని ఆర్జించగా, ఇతర సంస్థలు స్టార్ ఎయిర్ (రూ. 68.75 కోట్లు), బ్లూ డార్ట్ (రూ. 0.71 కోట్లు), ఇండియావన్ ఎయిర్ (రూ. 0.33 కోట్లు) లాభాలు చూశాయి.

### మళ్లీ పెరుగుతున్న వెండి, బంగారం ధరలు



జూ7

బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. అంతర్జాతీయ పరిణామాలు, అమెరికన్ డాలర్ బలహీనపడటంతో సోమవారం రాత్రి 10.30 గంటలకు బులియన్ మార్కెట్లో వెండి ధరలు 6 శాతానికి పైగా పెరిగి కిలో రూ.2.72 లక్షలకు చేరుకున్నాయి, బంగారం ధర దాదాపు 1 శాతం పెరిగి 10 గ్రాములకు రూ. 1.58 లక్షలకు చేరింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, హైదరాబాద్ మార్కెట్లో వెండి ధర కిలో రూ. 15 వేలు పెరిగి రూ.3,00,000కి చేరుకుంది. స్వచ్ఛమైన బంగారం పది గ్రాముల ధర రూ. 1,310 పెరిగి రూ. 1,58,500కి చేరింది.ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల పసిడి ధర రూ. 1,200 పెరిగి రూ. 1,44,750కి పెరిగింది. అమెరికన్ డాలర్ బలహీనపడటం, తక్కువ ధరకు కొనుగోళ్లు జరగడం వల్ల సోమవారం బంగారం ధరలు పెరిగాయి. డాలర్ ఇండెక్స్ దాదాపు 0.30 శాతం తగ్గి 97 స్థాయి వద్ద ట్రేడ్ అవుతోంది. దీనివల్ల బులియన్ ధరలను ప్రభావితం చేశాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ అన్నారు. గ్లోబల్ మార్కెట్లలోనూ ధరలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ వెండి ధర 2.81 శాతం పెరిగి ఔన్సు 80.21 డాలర్లకు చేరుకోగా, బంగారం ధర 1 శాతం పెరిగి ఔన్సుకు 5,012.94 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా జనవరిలో వరుసగా 15వ నెల కూడా బంగారం కొనుగోళ్ల పరంపరను కొనసాగించినట్టు డేటా వెలువడటంతో విలువైన లోహాలపై పెట్టుబడిదారుల సెంటిమెంట్ మరింత పెరిగిందని గాంధీ పేర్కొన్నారు.

# ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌పై అమెజాన్‌లో ఆఫర్లు



ప్రేమికుల రోజు సమీపిస్తున్న వేళ, తమకు ఇష్టమైన వారికి ఎలాంటి బహుమతి ఇవ్వాలా అని చాలా మంది ఆలోచిస్తుంటారు. ఖరీదైన బహుమతులు ఇవ్వాలనే నియమమేమీ లేకపోయినా, కొత్త ఫోన్ కొనాలని ప్లాన్ చేస్తున్న వారికి మాత్రం ఇది సరైన సమయం. ముఖ్యంగా ప్రీమియం సెగ్మెంట్‌లో ఎంతో క్రేజ్ ఉన్న ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌పై అమెజాన్‌లో ఆకర్షణీయమైన ఆఫర్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఆఫర్లను సరిగ్గా వినియోగించుకుంటే వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చు.ప్రస్తుతం అమెజాన్‌లో ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ 256ఉః మోడల్ ధర సుమారు రూ. 1,49,900గా ఉంది. ఇది ప్రీమియం ఫోన్‌కు ఉండే సాధారణ ధరే అయినప్పటికీ, కొన్ని ఆఫర్లతో దీనిని తక్కువ ధరకు సొంతం చేసుకోవచ్చు.ప్రైమ్ మెంబర్లు అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేస్తే, సుమారు రూ. 7,495 వరకు క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. అయితే ఇది తక్షణ తగ్గింపు కాదు. ఈ మొత్తం అమెజాన్ పే బ్యాలెన్స్‌లో జమ అవుతుంది.ఈ ప్రయోజనం కార్డు వినియోగదారులను బట్టి మారుతుంది, చెక్‌అవుట్ సమయంలో తుది మొత్తం తెలుస్తుంది.దీంతో పాటు ఎక్స్ఛేంజ్ ఆఫర్ కూడా అందుబాటులో ఉంది. పాత స్మార్ట్‌ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేయడం ద్వారా గరిష్ఠంగా రూ. 48,000 వరకు తగ్గింపు పొందవచ్చు. ఉదాహరణకు, మంచి కండిషన్‌లో ఉన్న ఐఫోన్ 15 మోడల్‌కు సుమారు రూ. 32,150 వరకు ఎక్స్ఛేంజ్ విలువ లభించే అవకాశం ఉంది.బ్యాంక్ క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ విలువ, ఇతర చిన్న బోనస్‌లు అన్నీ కలిపితే కొనుగోలుదారులు సుమారు రూ. 39,645 వరకు ప్రయోజనం పొందవచ్చు. అయితే, పాత ఫోన్ కండిషన్‌ను బట్టి ఎక్స్ఛేంజ్ విలువ మారుతుందని గమనించాలి. డెలివరీ సమయంలో పాత ఫోన్‌ను పరిశీలించిన తర్వాతే తుది ఎక్స్ఛేంజ్ విలువను నిర్ధారిస్తారు. మొత్తం మీద, వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రీమియం ఫోన్ కొనాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశమనే చెప్పాలి.

# 1,00,000 మార్కు చేరనున్న సెన్సెక్స్



భారతీయ ఈక్విటీ మార్కెట్లు క్రమంగా లాభాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో దేశీయ స్టాక్ మార్కెట్ రీ-రేటింగ్‌కు సిద్ధంగా ఉందని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. ఈ క్రమంలో ఏడాది ఆఖరు నాటికి కీలక బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 1,00,000 మార్కును చేరుకుంటుందని అంచనా వేసింది. కొవిడ్-19 మహమ్మారి తర్వాత దేశీయంఎగా ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయి. ఫలితంగా స్టాక్ ధరలు పుంజుకునేందుకు అవసరమైన సానుకూల వాతావరణం మార్కెట్లలో కనిపిస్తోంది. ఆర్థిక వృద్ధిని పెంచడానికి ప్రభుత్వం, ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటున్నాయి. వీటిలో వడ్డీ రేట్లను తగ్గించడం, బ్యాంకులు రుణాల జారీ సులభతరం చేయడం, వ్యవస్థలోకి మరింత నగదును చేర్చడం, మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం కేటాయింపులు పెంచడం, పన్ను సంస్కరణలు వంటివి ఉన్నాయి. ఈ చర్యలన్నీ కంపెనీలు వేగంగా వృద్ధి చెందడానికి, ఎక్కువ లాభాలను ఆర్జించడానికి సహాయపడతాయి. తద్వారా స్టాక్ ధరలు పెరుగుతున్నాయి. ఇదే సమయంలో ఇతర మార్కెట్లతో పోలిస్తే భారత ఈక్విటీ మార్కెట్లు చౌకగా ఉండటం, ఇటీవల ర్యాలీ చేస్తుండటం, తాజాగా కొత్త గరిష్టాలకు చేరుతుండటం వల్ల భారతీయ స్టాక్‌లు ప్రస్తుతం ఆకర్షణీయంగా ఉన్నాయని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. ఇవన్నీ మార్కెట్‌కు మద్దతు ఇస్తాయి. మెరుగుపడుతున్న వాణిజ్య సంబంధాలు, చైనాతో ఉద్రిక్తతలను తగ్గించడం కూడా స్టాక్ మార్కెట్లకు సానుకూల సంకేతాలుగా మారుతున్నాయి. వీటన్నిటి వల్ల ఈ ఏడాది డిసెంబర్ నాటికి సెన్సెక్స్ దాదాపు 95,000కి చేరుకుంటుందని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది.

## స్పోర్ట్స్

# ఓపెనర్లే కొట్టేశారు.. పది వికెట్లతో యూఏఈని ఓడించిన న్యూజిలాండ్!



వరల్డ్‌కప్ సన్నాహక సిరీస్‌లో భారత జట్టు చేతిలో చావుదెబ్బ తిన్న న్యూజిలాండ్ మెగా టోర్నీలో జూలు విదుల్చుతోంది. తొలిపోరులో అఫ్గనిస్థాన్ స్పిన్ ఉచ్చును ఛేదించిన కివీస్.. ఈసారి యూఏఈ భరతం పట్టింది. 174 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ ఓపెనర్లు ఓపెనర్లు టిమ్ సీఫర్ట్(89 నాటౌట్), ఫిన్ అలెన్(84 నాటౌట్) మంచుముక్కలా కరిగించారు. హైలెట్స్ చూస్తున్నామా? అన్నట్టుగా రెండో ఓవర్ నుంచి దూకుడే మంత్రగా యూఏఈ బౌలర్లపై ఈ ద్వయం విరుచుకుపడింది. అర్ధ శతకాల అనంతరం మరింత రెచ్చిపోయిన సీఫర్ట్, అలెన్ ప్రత్యర్థి బౌలర్లపై జాలి, దయ లేకుండా ఆడడంతో మరో26 బంతులు మిగిలి ఉండగానే మట్టికరిపించింది. టీ20 ప్రపంచకప్‌లో సంచలనం సృష్టించాలనుకున్న యూఏఈ కలలు కల్లలయ్యాయి. పటిష్టమైన న్యూజిలాండ్‌పై భారీ స్కోర్‌తో విజయంపై ఆశలు పెట్టుకున్న ఆ జట్టుపై ఓపెనర్లు టిమ్ సీఫర్ట్(89 నాటౌట్), ఫిన్ అలెన్(84 నాటౌట్) పిడుగల్లే విరుచుకుపడ్డారు. 174 పరుగుల ఛేదనలో నువ్వానేనా అనట్టు ఇద్దరూ పోటీపడి బౌండరీల పండుగ చేసుకున్నారు. రోహిద్ ఖాన్ వేసిన 6వ ఓవర్లో సీఫర్ట్ 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 20 రన్స్ రాబట్టగా.. పవర్ ప్లేలోనే 80కి చేరువైంది కివీస్. ఈ జోడీని విడదీసేందుకు యూఏఈ సారథి వసీం బౌలర్లను మార్చినా ఫలితం లేకపోయింది. స్వీప్ షాట్లు, ఫ్లిక్స్, కట్ షాట్లతో అలరించిన సీఫర్ట్, అలెన్ ఏ దశలోనూ ఔటయ్యేలా కనిపించలేదు. దాంతో.. చూస్తుండగానే లక్ష్యం చిన్నదైపోయింది. రోహిద్ వేసిన 16 వ ఓవర్ రెండో బంతిని సీఫర్ట్ సిక్సర్‌గా మలవగా బ్లాక్ క్యాప్స్ 10 వికెట్లతో జయభేరి మోగించింది. వరుసగారెండో విజయంతో మిచెల్ శాంట్నర్ బృందం గ్రూప్ డీలో అగ్రస్థానానికి ఎగబాకింది.

**వసీం, షరాఫు దంచేయగా..**

చెన్నైలో పటిష్టమైన న్యూజిలాండ్‌కు మొదట యూఏఈ బ్యాటర్లు చుక్కలు చూపించారు. ఓపెనర్ ముహమ్మద్ వసీం(64 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టగా.. అలీషన్ షరాఫు(55) హాఫ్ సెంచరీతోచెలరేగాడు. కివీస్ పేస్, స్పిన్ దళాన్ని ఉతికారేసిన ఈ ద్వయం విధ్వంసంతో 15 ఓవర్లకే స్కోర్ 120 దాటింది. ఆఖర్లో మయాంక్ కుమార్(21) దంచేశాడు. చివరి ఓవర్లో మరిన్ని పరుగులు రాబట్టాలనకున్న ప్రత్యర్థికి షాకిస్తూ మ్యాట్ హెన్రీ రెండు వికెట్లు తీశాడు. వరుసగా రెండు వికెట్లు పడడంతో యూఏఈ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది.

### శ్రీలంకకు ఊహించని ఎదురుదెబ్బ.. వరల్డ్‌కప్ నుంచి స్టార్ ఆల్‌రౌండర్ ఔట్..!



స్వదేశంలో జరుగుతున్న ప్రపంచకప్‌లో ఆతిథ్య శ్రీలంక మరో షాక్. తొలి విజయంతో జోరుమీదున్న ఆ జట్టు వనిందు హసరంగ సేవల్ని కోల్పోనుంది. గాయం కారణంగా ఈ సీనియర్ ఆల్‌రౌండర్ మెగా టోర్నీ నుంచి వైదొలగడమే అందుకు కారణం. తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై మూడు వికెట్లతో మెరిసిన హసరంగ అనూహ్యంగా గాయంతో ఇబ్బంది పడ్డాడు. వైద్య పరీక్షల అనంతరం అతడికి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దాంతో.. ఈ మ్యాచ్ విన్నర్ అందుబాటులో ఉండడు. ప్రపంచకప్ వంటి మెగా టోర్నీల్లో ఏ జట్టైనా తమ ప్రధాన అస్త్రాలను నమ్ముకుంటుంది. కానీ, శ్రీలంకకు మాత్రం ఈసారి ఆ అవకాశం కోల్పోయింది. ఇప్పటికే పేసర్ ఇషాన్ మలింగ గాయంతో దూరమవ్వగా.. ఇప్పుడు ఆల్‌రౌండర్ హసరంగ సైతం వరల్డ్‌కప్ నుంచి నిష్క్రమించాడు. ఇటీవల కాలంలో గాయాలతో సతమతమవుతూ జట్టుకు దూరమైన వనిందు హసరంగ ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో ఎడమ కాలి కండరాల నొప్పితో ఇబ్బందిపడ్డాడు. ఫిజియో వచ్చి పరీక్షించాక ఓవర్ పూర్తి చేసిన అతడు.. వికెట్ తీసి డగౌట్‌కు వెళ్లాడు. కాసేపటికి తిరిగొచ్చిన హసరంగ మరో వికెట్ తీసి లంక విజయంలో కీలకమయ్యాడు. కానీ, మ్యాచ్ అనంతరం ఎంఆర్ఐ స్కానింగ్‌లో అతడికి ఎడమ కాలి కండరంలో చీలక వచ్చినట్టు గుర్తించారు. దాంతో.. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అలా ఈ స్టార్ ఆల్‌రౌండర్ మెగా టోర్నీకి దూరం కావాల్సి వచ్చింది. అతడి స్థానంలో దుషాన్ హేమంత స్క్వాడ్‌లోకి రానున్నాడు.

**మూడేసి వికెట్లతో చెలరేగగా**

పొట్టి ప్రపంచకప్‌లో శ్రీలంక అదిరే బోణీ కొట్టింది. తొలి లీగ్ మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై కుశాల్ పెరీరా(56 నాటౌట్ ), కమిందు మెండిస్(44) మెరుపులతో భారీ స్కోర్ చేసిన లంక.. ప్రత్యర్థిని 143కే ఆలౌట్ చేసింది. హ్యారీ టెక్టర్(40) పోరాడినా.. సమచరుల నుంచి మద్దతు కరువైంది. హసరంగ(3-25), థీక్షణ(3-23), పతిరణ(3-25)లు మూడేసి వికెట్లతో చెలరేగగా లంక 20 పరగుల తేడాతో గెలిచి రెండు పాయింట్లు సొంతం చేసుకుంది.

### భారత తుదిజట్టు ఇదే.. సిరాజ్‌పై వేటు తప్పదు!



సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్-2026 ఆరంభ మ్యాచ్‌లో టీమిండియా స్థాయికి తగ్గట్లు ఆడలేకపోయింది. పసికూన అమెరికా పటిష్ట భారత జట్టుకు కఠిన సవాలు విసిరింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాట్ ఝులిపించడం.. బౌలర్లు రాణించడంతో టీమిండియా ఊపిరి పీల్చుకుంది.

**సూర్యకుమార్ ధనాధన్**

ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లలో ఇషాన్ కిషన్ (20) ఫర్వాలేదనిపించగా.. అభిషేక్ శర్మ అనూహ్య రీతిలో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. మిగిలిన వారిలో తిలక్ వర్మ (25) ఫర్వాలేదనిపించగా.. సూర్యకుమార్ యాదవ్ మెరుపు ఇన్నింగ్స్ (49 బంతుల్లో 84 నాటౌట్)తో జట్టును ఆదుకున్నాడు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది టీమిండియా. లక్ష్య ఛేదనలో భారత బౌలర్లు ముఖ్యంగా మొహమ్మద్ సిరాజ్ ఆదిలోనే వికెట్లు తీసి అమెరికాను కష్టాల్లోకి నెట్టాడు. ఓపెనర్లు ఆండ్రీస్ గౌస్ (6), సాయితేజ ముక్కామల్ల (2)ల వికెట్లను సిరాజ్ పడగొట్టగా.. కెప్టెన్ మోనాంక్ పటేల్ (0)ను అర్ష్‌దీప్ సింగ్ డకౌట్‌గా వెనక్కి పంపాడు.

**రాణించిన సిరాజ్**

మొత్తంగా సిరాజ్ మూడు, అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. వరుణ్ చక్రవర్తి ఒక వికెట్ పడగొట్టాడు. తద్వారా 20 ఓవర్లలో అమెరికాను 132-8 పరుగులకే పరిమితం చేసి టీమిండియా 29 పరుగుల తేడాతో గెలిచింది. ఇక రెండో మ్యాచ్‌లో గురువారం ఢిల్లీ వేదికగా నమీబియాతో టీమిండియా తలపడనుంది.

# విశ్వక్ సేన్ అనుదీప్ కేవీ అన్-లిమిటెడ్ కామెడీ.. సెన్సార్ పూర్తి చేసుకున్న 'ఫంకీ'



మాస్ కా దాస్ విశ్వక్ సేన్, 'జాతిరత్నాలు' ఫేమ్ అనుదీప్ కేవీ కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ఎంటర్టైనర్ 'ఫంకీ' ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే చిత్రబృందం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఖ/యూ సర్టిఫికేట్‌ను పొందింది, అలాగే దీని రన్ టైమ్ 128 నిమిషాలుగా ఖరారు కావడంతో మేకర్స్ దీనిని 'అన్ లిమిటెడ్ అబ్సర్డ్ ఫన్' ప్యాకేజీగా ప్రమోట్ చేస్తున్నారు. ఇండస్ట్రీ నేపథ్యంలో సాగే సెటైరికల్ కామెడీగా తెరకెక్కిన ఈ సినిమాలో విశ్వక్ సేన్ ఒక ఫిల్మ్ డైరెక్టర్‌గా కనిపిస్తుండగా, కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన 'యమ యమ్మ' సాంగ్ మరియు ఫన్నీ ట్రైలర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేశాయి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ 4 సినిమాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి. వాలెంటైన్స్ వీకెండ్ కానుకగా వస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఫుల్ లెంగ్త్ కామెడీ రైడ్‌ను అందిస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.




# జన నాయగన్ 'విజయ్' ఫ్యాన్స్‌కు శుభవార్త

దళపతి విజయ్ అభిమానులకు శుభవార్త. జన నాయగన్ మూవీ నిర్మాతలు తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. సెన్సార్ బోర్డుకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకుంటున్నట్లు మద్రాస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ మధ్య జరిగిన చట్టపరమైన వివాదం ముగిసింది. చిత్ర నిర్మాతలకు జదీఖీజపై వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి మద్రాస్ హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ కేసులో ఖఎచీ ప్రొడక్షన్స్ తరపున వాదిస్తున్న న్యాయవాది విజయన్ సుబ్రమణ్యం చేసిన అభ్యర్థనను జస్టిస్ూా ఆశా అనుమతించారు. కేసును ఉపసంహరించుకోవాలని కోరుకుంటున్నట్లు నిర్మాణ సంస్థ హైకోర్టు రిజిస్ట్రీకి లేఖ ద్వారా తెలియజేసింది. సినిమాను మరోసారి రివైజింగ్ కమిటీకి పంపి సమీక్ష ప్రక్రియను కొనసాగించాలని నిర్మాతలు నిర్ణయించుకున్నట్లు కోర్టుకు తెలిపారు. ఇకపై చట్టపరమైన చర్యలను కొనసాగించడం లేదని లేఖలో నిర్మాతలు పేర్కొన్నారు. జదీఖీజకి వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకోవడంతో సినిమా విడుదలకు లైన్ క్లియర్ అయిపోయింది. ఇప్పటికే జన నాయగన్ నిర్మాతలు ఈ చిత్రాన్ని జదీఖీజ రివైజింగ్ కమిటీకి పంపినట్లు సమాచారం. సినిమా విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నారు.




# కమిట్‌మెంట్ కోసం ఫోన్లు వస్తూనే ఉంటాయి నటి షాకింగ్ కామెంట్స్

క్యాస్టింగ్ కౌచ్‌పై నటి ఎస్తర్ నోరోన్హా కీలక వ్యాఖ్యలు చేసింది. టాలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ అనేది ఇప్పటికీ కొనసాగుతుందని, కమిట్‌మెంట్ ఇస్తేనే చాన్స్‌లు ఇస్తామని చెప్పే దర్శకనిర్మాతలు చాలా మంది ఉన్నారని ఆరోపించింది. ఆడియన్స్ మాత్రమే క్యాస్టింగ్ కౌచ్‌ని కంట్రోల్ చేయగలరని ఎస్తర్ చెబుతోంది. ఆమె కీలకపాత్ర పోషించిన చిత్రం అమరావతికి ఆహ్వానం చిత్రం ఈ నెల 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఓ యూట్యూబ్ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో క్యాస్టింగ్ కౌచ్‌పై మాట్లాడింది. క్యాస్టింగ్ కౌచ్ అనేది ఇప్పటికే టాలీవుడ్‌లో కొనసాగుతూనే ఉంది. రెండ్రోజుల క్రితమే నాకు ఓ కాల్ వచ్చింది. కమిట్‌మెంట్‌కి ఓకేనా అడిగారు. నో చెప్పడంతో వదిలేశారు. చాలామంది హీరోయిన్లు ఇంటర్వ్యూలలో నేను కష్టపడి వచ్చాను.. టాలెంట్‌తోనే పైకి వచ్చాను, ఒక్కరు కూడా నన్ను కమిట్‌మెంట్ అడగలేదని చెబుతారు. కానీ అదంతా అబద్ధం. చాలా మంది కాంప్రమైజ్ అయినవాళ్లే. నటన రానివాళ్లు కూడా పెద్ద పెద్ద ప్రాజెక్టుల్లో ఎలా ఉంటారు? వాళ్లకు ఉన్న లోపాన్ని కప్పిపుచ్చాలంటే కమిట్‌మెంట్ ఇవ్వాల్సిందే. అయితే ఎవరు అడిగారు అనేది ముందే చెప్పరు. ముందుగా మీడియేటర్ ద్వారా కమింట్‌మెంట్ గురించి అడిగిస్తారు. ఓకే అంటే రెమ్యునరేషన్ ఇలా, లేదంటే అలా చెబుతారు. మనసైడ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే.. అడిగింది ఎవరనే పేరుని చెబుతారు. అందుకే ముందుగానే కమిట్‌మెంట్ అడిగింది ఎవరు అని కనిపెట్టలేం. సినిమాలలో ఎప్పుడు చీరలో కనిపించి.. బయటికి దేవతలా కనిపించేవాళ్లు కూడా అలాంటి పనులు చేస్తారు. అయితే నేను ఏ కేటగిరీలో ఉన్నాను అనేది వారికి క్లారిటీ రావడం లేదు. కొంతమంది ఇంటర్వ్యూలో ఇలా మాట్లాడి.. తర్వాత అలాంటి పనులు చేస్తుంటారు. నేను కూడా అదే క్యాటగిరీ అనుకొని కాల్ చేస్తుంటారు. ఆడియన్స్ కూడా 'ఈవిడ బాగానే మాట్లాడుతుంది, కానీ ఏదో ఒకటి చేసే ఉంటుందని' అనుకుంటారు. అలాంటి వాళ్లు నా ఫిల్మోగ్రఫీ చూడాలి. ఒకవేళ నేను కూడా కమిట్‌మెంట్‌కి ఓకే చెబితే.. ఇన్నేళ్లలో ఒక్క పెద్ద ప్రాజెక్టు కూడా నా దగ్గరకు రాదా? నన్ను జనం ఇంతలా ప్రేమిస్తున్నారు.. నేను చేసిన ప్రతి ప్రాజెక్ట్‌ను ఆదరిస్తున్నారు. ఆడియన్స్, మీడియా సపోర్ట్ నాకుంది. అలాంటప్పుడు ఎందుకు నాకు అవకాశం రాలేదో ఆలోచించాలి.

**వాళ్లంతా అంకుల్స్ బ్యాచ్**


ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్న యువతరం.. కమిట్‌మెంట్ గురించి అడగడం లేదు. వాళ్ల చాలా ఫ్యాషన్‌తో పని చేస్తున్నారు. అలాంటి పనులు చేసేవాళ్లంతా పాత బ్యాచ్. వారందరిని నేను అంకుల్స్ బ్యాచ్ అని పిలుచుకుంటాను. వాళ్ల ప్రయత్నాలు జరుగుతూనే ఉంటాయి. మనలోని లోపాలను ఆసరాగా చేసుకొని కమిట్‌మెంట్ గురించి అడుగుతారు. ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ అనేది కనిపించకుండే చేసే అవకాశం ఆడియన్స్‌కి మాత్రమే ఉంది. వాళ్లు ఫిక్స్ అయితే.. ఇక్కడ అలాంటి పనులు జరుగవు. హాలీవుడ్, బాలీవుడ్‌లో లాగా.. ఇక్కడ కూడా కాంప్రమైస్ అయి నటించే నటీనటులను బ్యాన్ చేయాలి. అలాంటి వాళ్లు ఎంత పెద్ద సినిమా చేసినా బాయికాట్ చేయాలి. అప్పుడే క్యాస్టింగ్ కౌచ్ ఆగిపోతుంది' అని ఎస్తర్ చెప్పుకొచ్చింది.




# 'టాక్సిక్'కు లీగల్ షాక్.. చెట్ల నరికివేత ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు

కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' మరోసారి వివాదాల్లో చిక్కుకుంది. బెంగళూరులోని పీణ్యజలహళ్లి సమీప అటవీ ప్రాంతంలో సినిమా షూటింగ్ సందర్భంగా అనుమతి లేకుండా వేలాది చెట్లను నరికివేశారనే ఆరోపణలు నిజమని కర్ణాటక అటవీ శాఖ తేల్చడంతో నిర్మాతలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. షూటింగ్ యూనిట్‌తో పాటు భూమిని లీజుకు ఇచ్చిన వ్యక్తులపైనా కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ఈ పరిణామం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'కేజీఎఫ్' సిరీస్ తర్వాత యష్ నుంచి వస్తున్న సినిమా కావడంతో 'టాక్సిక్'పై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. మలయాళ దర్శకురాలు గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో డార్క్, ఇంటెన్స్ టోన్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. విజువల్స్, కథన శైలిలో కొత్త అనుభూతి అందించేందుకు వరల్డ్ క్లాస్ టెక్నిషియన్లతో పని చేస్తున్నట్లు యూనిట్ ముందుగానే వెల్లడించింది. టీజర్ ద్వారా యష్ డిఫరెంట్ లుక్ ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తించింది. ఈ సినిమాలో కియారా అద్వానీ, నయనతార, తారా సుతారియా, రుక్మిణి వసంత్ వంటి స్టార్ హీరోయిన్లు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. హుమా ఖురేషి, నటాలీ బర్న్ వంటి నటీమణులు కూడా ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, క్యారెక్టర్ విజువల్స్ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. యష్ స్టైలిష్ లుక్‌కు మాస్ ఆడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. అయితే తాజాగా అటవీ భూమిలో అక్రమంగా చెట్లు నరికివేశారనే ఆరోపణలు తీవ్రంగా మారాయి. షూటింగ్‌కు అనుమతి ఉన్నప్పటికీ, అనుమతి పరిమితులను దాటి అడవిలో చెట్లు నరికివేయడం చట్టవిరుద్ధమని అటవీ శాఖ స్పష్టం చేసింది. అటవీ శాఖ మంత్రి స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి ఫొటోలు సోషల్ మీడియాలో పంచుకోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. అనంతరం అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు కావడం ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. ఇది ఒక్కటే కాకుండా, టీజర్ విడుదల సమయంలోనూ 'టాక్సిక్'పై వివాదాలు చెలరేగాయి.

# యాక్టర్ కమ్ డైరెక్టర్ రవిబాబు సర్‌ప్రైజ్




నటుడిగా, నిర్మాతగా, డైరెక్టర్‌గా జర్నీ కొనసాగిస్తున్న రవిబాబు గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేదు. టాలీవుడ్‌లో ఉన్న మల్టీ టాలెంటెడ్ సీనియర్ యాక్టర్లలో ఒకరు రవి బాబు లాంగ్ గ్యాప్ తర్వాత రవిబాబు డైరెక్టర్ కమ్ యాక్టర్‌గా ఆడియెన్స్ ముందుకు రాబోతున్నాడు. రవిబాబు స్వీయ దర్శకత్వంలో నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఙఓశీతీ. మేకర్స్ ఈ మూవీ అనౌన్స్‌మెంట్ వీడియోను షేర్ చేశారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో రవి బాబు యాక్షన్ అవతార్‌లో కనిపిస్తున్న విజువల్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఫ్లైయింగ్ ఫ్రాగ్స్, సురేశ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ షూటింగ్ మొత్తం పూర్తయినట్టు ప్రకటించారు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2026 మేలో సినిమాను విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఈ చిత్రంలో రవిబాబు లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలో క్లారిటీ రానుంది. రవిబాబు చివరగా ఆర్‌పీ పట్నాయక్ డైరెక్షన్‌లో వచ్చిన

Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108

# అధికార పక్షానికి తొలి పరీక్ష గా మారనున్న మున్సిపల్ ఎన్నికలు

పాలన కంటే దూషణలు పెద్దవైతే,
ప్రజల తీర్పు మౌనంగా కఠినమే
తెలంగాణ రాష్ట్ర రాజకీయాలకు
ప్రజాపరీక్ష మారిన ఎన్నికల రంగం
అవకాశాలనే అదునుగా అధికార పార్టీగా
కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం
ఆరు గ్యారంటీలు,హామీలు నోటి మాటలే అంటున్న బీఆర్ఎస్

చెన్నూరి అన్వేషి
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్





తెలంగాణ ఉద్యమంలో ప్రజల మస్తిష్కాలను ప్రజ్వరిల్లింపజేసి ఈప్రాంత భావజాలాన్ని అట్టడుగుస్థాయికి తీసుకుపోయి ప్రజలను ఏకతాటిపై నిలబడంలో ప్రధాన భూమిక పోషించిన తెలంగాణ యాస భాషకే దక్కుతుందనడంలో అతిశయోక్తి లేదు.భాష పదును రాజకీయ పరిస్థితులనే మార్చి వేసిందని చెప్పడంలో చర్చకు తావే లేదు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ముందు ఎలాంటి భాషను వినియోగించారో? చెప్పడానికి ఇప్పుడు ఉన్నటువంటి మాధ్యమాలు అప్పుడు అంతగా లేవు. ఈ ప్రాంత ఉద్యమ నేతలు వాడిన భాషకే దక్కుతుంది. పదేళ్ల తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు మున్సిపల్ ఎన్నికలు తొలి పరీక్ష

**తెలంగాణ రాష్ట్ర రాజకీయాలకు తొలి ప్రజాపరీక్ష గా ఎన్నికల రంగం**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు సాధారణ స్థానిక సంస్థల పోటీ కాదు. ఇవి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తొలి ప్రజా పరీక్ష, ప్రతిపక్ష బీఆర్ ఎస్ తిరిగి పుంజుకునే అవకాశం కి పట్టణ రాజకీయాల్లో తన స్థానం వెతుక్కునే ప్రయోగం. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి స్థానిక అంశాలే ఓటింగ్‌ను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాలపై స్పష్టమైన సంకేతాలు ఇవ్వబోతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికార బలం అనే నినాదంతో ప్రచారం
కొనసాగుతున్నది.

**అవకాశాలనే అదునుగా అధికార పార్టీగా కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం**

ఎక్కడ కూడా నిర్లక్ష్యం లేకుండా అవకాశాలను అదునుగా అధికార పార్టీగా కాంగ్రెస్ ఈ మున్సిపల్ ఎన్నికలను రక్షణాత్మకంగా ఎదుర్కొంటోంది. ఆరు గ్యారంటీలు, సంక్షేమ పథకాల అమలే తమ ప్రధాన ఆయుధమని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చెబుతోంది. ఉచిత బస్సు, పెన్షన్లు వంటి పథకాలతో లబ్ధిదారుల మద్దతు దక్కుతుందనే లెక్కలేస్తుంది. కానీ పట్టణ ఓటరుముందు కాంగ్రెస్‌కు కఠిన ప్రశ్నలను ఎదుర్కోవల్సివస్తుంది. ధరలు, ట్రాఫిక్, మౌలిక వసతులు ఉద్యోగాల అంశాల్లో స్పష్టమైన మార్పు కనిపించలేదన్న భావన బలంగా ఉంది. మున్సిపల్ సమస్యలపై ఇప్పటివరకు ప్రభుత్వ స్థాయి చర్యలు స్పష్టంగా కనిపించకపోవడం కూడా కాంగ్రెస్‌కు మైనస్‌గ్గా మారుతోంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే అది తమ పాలనపై ప్రజల విశ్వాసంగా భావించవచ్చు. ఓడితే మాత్రం పాలనపై తొలి హెచ్చరికగా మారే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువే. మున్సిపల్ ఎన్నికలలో ఆశించినంత ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి రాకుంటే గ్రూప్ రాజకీయాలు బహిర్గతం అవుతావేమో? అనే సందేహం ఏర్పడక తప్పదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్న నేపథ్యం

**ఆరు గ్యారంటీలు,హామీలు నోటి మాటలే అంటున్న బీఆర్ ఎస్**

ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ఈ
మున్సిపల్ ఎన్నికలను అనుకూల వేదికగా భావిస్తోంది. గత రెండు పర్యాయాల పాలనలో పట్టణాల్లో చేసిన రోడ్లు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ,మౌలిక వసతుల అభివృద్ధినే ప్రధాన ప్రచార అంశంగా మలుస్తోంది. పట్టణాలను కట్టింది మేమే అన్న నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై పనులు నిలిచిపోయాయన్న విమర్శను గట్టిగా వినిపిస్తోంది. ఆరు గ్యారంటీలు, హామీలు నోటి మాటలే తప్పా అభివృద్ధి శూన్యం అనే ప్రచార సాధనలతో ఉన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికీ బీఆర్ఎస్‌కు బలమైన కేడర్ ఉండటం పార్టీకి అదనపు బలం. అయితే అధికారంలో లేని పార్టీగా హామీలు ఇవ్వడంలో పరిమితులు ఉన్నాయి. గత పాలనపై ఉన్న అసంతృప్తి కూడా కొన్నిచోట్ల బీఆర్ఎస్‌కు అడ్డంకిగా మారుతోంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు లాభం కలిగితే అది రాష్ట్ర రాజకీయాల్లో తిరిగి ఊపు వచ్చినట్టే. కాని ఇప్పటిదాకా బీఆర్ఎస్ మీద ఇంకా ఆశించినంత ప్రజలలో సానుభూతి రాలేదు బీజేపీ కి తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు పూర్తిస్థాయి గెలుపు కోసం కాదు. పట్టణాల్లో తన ఓటు శాతాన్ని పెంచుకోవడమే ప్రధాన వ్యూహం. కేంద్ర ప్రభుత్వ పథకాలు, కాంగ్రెస్ కాంగ్రెస్ బీఆర్ఎస్ రెండింటినీ ఒకే తాటిపై పెట్టే విమర్శలతో పట్టణ మధ్యతరగతి యువతపై దృష్టి పెట్టింది. కానీ బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడం,మున్సిపల్ సమస్యలపై స్పష్టమైన ప్రత్యామ్నాయ ప్రణాళిక లేకపోవడం బీజేపీ కి పెద్ద బలహీనత. ఈ ఎన్నికల్లో బీజేపీ నిర్ణయాత్మకశక్తిగా కాకపోయినా, ఓటు చీలికకు కారణమయ్యే అవకాశముంది. ప్రజల తీర్పు పనితనానికే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మూడ్ స్పష్టం. రాష్ట్ర రాజకీయాల ప్రభావం ఉన్నా, చివరికి ఓటరు చూస్తున్నది స్థానిక పనితనమే! రోడ్డు బాగుందా? డ్రైనేజీ పనిచేస్తుందా? తాగునీరు సమయానికి వస్తుందా? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగల అభ్యర్థికే ప్రజల మద్దతు దక్కేఅవకాశం దక్కేఅవకాశం కనిపిస్తోంది. ఈ మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్‌కు హెచ్చరిక కావచ్చు.బీఆర్ఎస్‌కు పునరాగమన సంకేతం కావచ్చు. బీజేపీకి భవిష్యత్తు ప్రయోగంగా మారవచ్చు ఫలితాలు ఏ పార్టీకి అనుకూలంగా వచ్చినా ఒక విషయం మాత్రం ఖాయం. తెలంగాణ పట్టణ ఓటరు ఇక మాటలు కాదు, పనులనే ఓటుగా మారుస్తున్నాడు. అనేది ఈ ఎన్నికల అసలు సందేశం. మాటల రాజకీయానికి మున్సిపల్ హెచ్చరికగా, పాలన కంటే దూషణలు పెద్దవైతే, ప్రజల తీర్పు మౌనంగా కానీ కఠినంగా ఉంటుంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు రేపు జరుగే తీర్పులో రాజకీయ వాతావరణం ప్రజల దైనందిన సమస్యల చుట్టూ కాకుండా మాటల దిగజారుడు చుట్టూ తిరుగుతోంది. సీఎం నుంచి ప్రతిపక్ష నేతల వరకూ వినిపిస్తున్న సంస్కారం లేని వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలు, అహంకార ప్రదర్శనలు ఇవి ప్రజాస్వామ్య రాజకీయాలకు ప్రమాదకర సంకేతాలు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం చూస్తే పాలనపై చర్చ కనపడటం లేదు. పదజాలపు పోటీ మాత్రమే కనిపిస్తోంది. ఇది ప్రజల సహనాన్ని పరీక్షించే దశకు రాజకీయాలను తీసుకెళ్లింది.

ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న నాయకుడు మాటల విషయంలో అదుపు కోల్పోతే, అది కేవలం వ్యక్తిగత వైఖరి కాదు పాలనా శైలికి అద్దం. అధికారంలో ఉన్నవారు మాటల్లోనే సంస్కారం కోల్పోతే, అధికార వినియోగంలో బాధ్యతపై సందేహం తలెత్తడం సహజం. కానీ ప్రతిపక్షం కూడా అదేస్థాయిలో దూషణల రాజకీయానికి దిగితే, ప్రజల్లో ఏర్పడే భావన ఒక్కటే ఇద్దరూ ఒకటే. ఈ భావన అధికారానికి లాభం కాదు, ప్రతిపక్షానికి గెలుపు కాదు ఇది ప్రజాస్వామ్యానికి నష్టం. తెలంగాణ పట్టణ ఓటరు ఇక మౌనంగా ఉండే అమాయకులు కారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో వచ్చే ఫలితాలు సంపూర్ణ తిరస్కారంగా కాకపోయినా, స్పష్టమైన హెచ్చరిక తీర్పుగా మారే అవకాశాలు ఎక్కువ. మాటల రాజకీయానికి ఓటు తగ్గింపు పనితీరు లేని నాయకులకు మౌన శిక్ష స్థానికంగా పనిచేసిన అభ్యర్థులకు ప్రాధాన్యం. ఇవే ఫలితాల్లో కనిపించే సంకేతాలు కావచ్చు. ఈ ఎన్నికలు సీఎం వర్సెస్ ప్రతిపక్షం కాదు. సంస్కారం వర్సెస్ అహంకారం. ప్రజలు కోరుకుంటున్నది గట్టిగా అరచే నాయకత్వం కాదు. గౌరవంగా మాట్లాడే పాలన. దూషించే మాటలు కాదు. పనిచేసే చేతులు. మాటలు మారకపోతే తీర్పు మారుతుంది. ఆ మార్పు మున్సిపల్ ఎన్నికలతోనే మొదలయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్న పరిస్థితి కొనసాగుతోంది

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు







ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలి
నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

ధర్మఘంట ఫిబ్రవరి 10 నల్లగొండ:జిల్లాలో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీస్ అధికారుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని నల్లగొండ కార్పొరేషన్ తో పాటు ఆరు మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఒక అడిషనల్ ఎస్పీ,ఆరుగురు డీఎస్పీలు,29 మంది సీఐలు,84 మంది ఎస్ఐలు,మరియు ఇతర పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 1097 మంది మరియు 5ప్లాటున్ల టిజిఎస్పీ పోలీస్ సిబ్బందిని నియమించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు.ముఖ్యంగా ఈ నెల 11వ తేదీన ఒక కార్పొరేషన్ తో పాటు 06 మున్సిపాలిటీలలో 164 వార్డులో 473 పోలింగ్ స్టేషన్లలలో జరగనున్న ఎన్నికల్లో 66 సమస్యాత్మక పోలింగ్ స్టేషనులను గుర్తించి,ఆయా పోలింగ్ స్టేషన్ పరిధిలో అదనపు బలగాలు,07 స్ట్రైకింగ్ ఫోర్స్,14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్,47 రూట్ మొబైల్ పార్టీలు,08 ఎస్ఎస్టి టీంలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామన్నారు.ఎక్కడైనా చిన్నపాటి సమస్య తలెత్తినా అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు.ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలను కట్టడి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని తెలిపారు. గత ఎన్నికల్లో గొడవలు,కేసుల్లో ఉన్న,నేర చరిత్ర కలిగిన వ్యక్తులు మరియు రౌడీ షీటర్లను గుర్తించి జిల్లా వ్యాప్తంగా 333 మందిని బైండోవర్ చేయడంతో పాటు, వారి కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా గొడవలకు గానీ,ఇతర అసాంఘిక కార్యకలాపాలకు గానీ,పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున,ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులు తీసుకురావడానికి అనుమతి లేదని తెలిపారు.పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 (బిఎన్ఎస్ఎస్) సెక్షన్ అమలులో ఉంటుందని,కావున నలుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల పరిధిలో ఎవరూ ఉండకూడదని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలో గానీ,పరిసర ప్రాంతాలలో గానీ,ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టే ఉద్దేశంతో నగదు, మద్యం లేదా ఇతర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చట్టబద్ధమైన చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.కావున జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక వారోత్సవాలు రియాక్టివేషన్ కేవైసీ లావాదేవీల పై.. ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు...

**ఖమ్మం/ ఫిబ్రవరి 10 తల్లాడ ధర్మ ఘంట** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో మంగళవారం బ్యాంక్ అప్డేషన్, రియాక్టివేషన్, కేవైసీలపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ. శ్రీధర్ రాజు సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ వారు మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కౌన్సిలర్ శ్రీనివాస్ రావు, నాగరాణి, సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ కేవైసీ ఆర్
ఈ కేవైసీ సికేవైసీ ఈ కేవైసీలు అకౌంట్ అప్డేషన్ చేసుకోవాలని మరియు ఖాతాదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, ధనవంత్రి జీవన్ జ్యోతి సురక్ష బీమా యోజన సుకన్య సమృద్ధి యోజన అటల్ పెన్షన్ యోజన రూపే కార్డుల గురించి అవగాహన కల్పించారు, ఇన్సూరెన్స్ చేయడం ద్వారా ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా 10 లక్షలు వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, పంచాయతి కార్యదర్శి ఎస్.కె సిద్ధిక్ మియా, ఉపసర్పంచ్ యశోద, వార్డుసభ్యులు, అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు, బ్యాంకు కౌన్సిలర్లు ఖాతాదారులు పాల్గొన్నారు .




## 1.83 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ధర్మఘంట. హైదరాబాద్, ఫిబ్రవరి 10, 2026:**
ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలో రూ.1.83 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఎమ్మెల్యే ముఠా గోపాల్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి మంగళవారం ప్రారంభించారు.
వీటిలో ముషీరాబాద్ వార్డులోని గంగపుత్ర కాలనీలో రూ. 70 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, గాంధీనగర్లోని మాల బస్తీలో రూ.42 లక్షల తో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులు,కవాడిగూడ వార్డులోని అడ్వొకేట్ కాలనీలో రూ.30 లక్షల తో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు , రామ్‌గోపాల్‌పేట్ వార్డులోని కృష్ణనగర్ కాలనీలో రూ.41 లక్షల తో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఉన్నాయి.

**ఈ సందర్భంగా**
మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూడ నగరంలోని కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి గడిచిన ఐదేండ్లలో జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు .
శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను మేయర్ ఆదేశించారు.

**డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ....**
జిహెచ్ఎంసి పరిధిలో పౌర సదుపాయాల పెంపుకుజీహెచ్ఎంసీఅధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రవికిరణ్, జీహెచ్ఎంసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లెవీని త్వరగా పూర్తి చేయండి:మాచన రఘునందన్



**ధర్మఘంట ఫిబ్రవరి 10 మునుగోడు:**
కస్టమ్ మిల్లింగ్ రైస్(లెవీ)ని సాధ్యమైనంత త్వరిత గతిన పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ మిల్లర్లకు స్పష్టం చేశారు.మంగళవారం నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ లెవీని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఇప్పటికే మిల్లర్లకు సూచించడం జరిగిందని చెప్పారు.వడ్ల సేకరణలో నల్గొండ జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉందని వివరించారు.అలాగే లెవీ త్వరగా పూర్తి చేయడంలో కూడా జిల్లాకు మంచి పేరు వచ్చేలా మిల్లర్లు కృషి చేయాలని ఆకాక్షించారు.

## ఎన్నికల బందోబస్తు విధులలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి




ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వ్యవహరించాలి
పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆదేశాలు

**ధర్మఘంట ఫిబ్రవరి 10 సూర్యాపేట:**
ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని, ఎన్నికల బందోబస్తు విధులలో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి పంక్షన్ హాల్ నందు ఎన్నికల విధులు నిర్వహణపై పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేస్తూ పలు సలహాలు, సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల్లో విధులు నిర్వర్తించనున్న సిబ్బంది,బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా,పూర్తి అంకితభావం,క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని స్పష్టం చేశారు.విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు,ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్దతిలో ఉంచాలని,అనుమతిలేని వ్యక్తులను ఓటరు కాని వారిని పరిసరాల్లో రానివ్వోద్దని,100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలన్నారు.ఓటర్లు సెల్ ఫోన్స్,ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలన్నారు.ఎన్నికల సామాగ్రి తరలించడంలో రూట్ మొబైల్ పోలీసు సిబ్బంది విధులు ముఖ్యమైనన్నారు. ఎన్నికల సామాగ్రికి పూర్తి భద్రత కల్పిస్తూ పోలింగ్ సామగ్రిని పోలింగ్ బూత్ లకు చేర్చడం, స్ట్రాంగ్ రూమ్ లకు తరలించడంలో అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా,ఇబ్బందులు వచ్చినా,ఎవరైనా గొడవలు పడినా,గుంపులుగా చేరినా సంబంధిత స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందికి,రూట్ మొబైల్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు.ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ,ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే,వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు.ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి,సూర్యాపేట డిఎస్పీ ప్రసన్నకుమార్,సీఐలు వెంకటయ్య,రాజశేఖర్,రామారావు,శివకుమార్,ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు,ఏఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్, అదనపు కలెక్టర్, అబ్జర్వర్

**ధర్మ ఘంట నిజామాబాద్, ఫిబ్రవరి 10** : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రి తో సిబ్బంది తరలింపు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై ఇప్పటికే అన్ని కసరత్తులు పూర్తి చేశామని అన్నారు.మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 11న జరుగనున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ అంకిత్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి వేర్వేరుగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థకు సంబంధించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు, బోధన్ మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ అయిన విజయ మేరీ హైస్కూల్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా అంకితభావంతో కృషి చేయాలని ఎన్నికల సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఎక్కడ కూడా రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా పక్కాగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఓటింగ్ సందర్భంగా గోప్యతను కాపాడేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపిస్తున్నందున, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. పోలింగ్ బూత్ లలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రతి పీ.ఎస్ లో ఓటర్లకు సహకరించేలా బీ.ఎల్.ఓలతో కూడిన హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా నిఘా బృందాలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేస్తున్నాయని తెలిపారు. ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. గడువు లోపు పోలింగ్ కేంద్రం లోనికి చేరుకున్న ఓటర్లకు సాయంత్రం 5.00 గంటలు దాటిన తరువాత కూడా టోకెన్లు జారీ చేసి, ఓటు వేసేందుకు అవకాశం కల్పించామన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలని అన్నారు. ఇదిలాఉండగా, అదనపు కలెక్టర్ అంకిత్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్. సత్యనారాయణ రెడ్డి భీంగల్, ఆర్మూర్ పట్టణాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ సిబ్బందికి సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి, చెక్ లిస్టు ప్రకారం సామాగ్రి అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. అనంతరం అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలకు చేరుకొని ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును నిశిత పర్యవేక్షణ జరిపారు. వీరి వెంట సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, అధికారులు ఉన్నారు.

## ఖమ్మం జిల్లాను క్రీడా ప్రతిభకు కేంద్రంగా తీర్చిదిద్దాలి...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

రాష్ట్ర స్థాయిలో జిల్లా గౌరవం పెంచేలా క్రీడాకారుల ప్రదర్శన ఉండాలి...

సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి పోటీలను క్రీడాజ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్..



**ఖమ్మం ఫిబ్రవరి 10 ధర్మ ఘంట** సీఎం కప్ 2025-26 రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు ప్రస్తుత సంవత్సరం కనీసం75 మెడల్స్ వచ్చేలా క్రీడాకారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపు నిచ్చారు. ఖమ్మం జిల్లా కలెక్టర్, స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి క్రీడా పోటీలను మంగళవారం క్రీడా జ్యోతి వెలిగించి, ప్రారంభ సూచకంగా బెలూన్లను గాలిలో ఎగురవేసి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలను గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయిలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. పోటీలలో గెలుపొంది, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. 44 రకాల క్రీడలలో జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయని, ఇక నుంచి పోటీ మరింత ఎక్కువగా ఉంటుందని అన్నారు.క్రీడాకారులు ప్రతి ఒక్కరు బలంగా విజయం సాధిస్తామని విశ్వాసంతో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, మన వంతు వంద శాతం ప్రయత్నం చేయడం మన బాధ్యతని అన్నారు. క్రీడలలో గెలిచినప్పుడు పొంగి పోవడం, ఓడిపోయినప్పుడు కృంగి పోవడం చేయవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా క్రీడా స్ఫూర్తి కల్గి ఉండాలని, ఈ స్ఫూర్తి మనకు జీవితకాలంలో చాలా అంశాలలో ఉపయోగపడతాయన్నారు. గత సంవత్సరం ఖమ్మం జిల్లాకు రాష్ట్రస్థాయి పోటీలలో 47 మెడల్స్ సాధించారని, ప్రస్తుత సంవత్సరం 75 మెడల్స్ సాధన లక్ష్యంగా క్రీడాకారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలకు ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ బృందాలను పంపే విధంగా క్రీడా కోచ్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్రీడా జెండాను ఎగురవేశారు. ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కలిసి కాసేపు వాలీబాల్ ఆడారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారిణి చైతన్య జైని, అధికారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.




**ధర్మఘంట, ఫిబ్రవరి 10, కరీంనగర్**: జిల్లాలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలకు బుధవారం నిర్వహించనున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా కరీంనగర్ జిల్లాలో పోలింగ్ జరగనున్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా చొప్పదండి మున్సిపాలిటీకి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు.చొప్పదండిలో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది.. బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు..ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం..



మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం.. 80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం..

**ఖమ్మం ఫిబ్రవరి 10 ధర్మ ఘంట ఖమ్మం** : రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్‌మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ప్రజాస్వామ్య స్వేచ్ఛకు భంగం కలిగిస్తే వదిలిపెట్టం..

“ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు.. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది“ అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

### మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతం పైగా సీట్లు కాంగ్రెస్ వే

నేడు (బుధవారం) జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. “గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే ఈ పుర ఎన్నికల్లో 80 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు.. అదే ఫలితం రేపు పునరావృతం కాబోతుంది“ అని అన్నారు.

### అభివృద్ధికి పెద్ద పీట...

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. “కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండిగోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. ‘వరి వేస్తే ఉరి‘ అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం“ అని వివరించారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

## శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తుంబుర దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

ముఖ్య అతిథిగా

పాల్గొన్న సర్పంచ్ కిన్నెర వెంకట కృష్ణవేణి



**ఖమ్మం ఫిబ్రవరి 10 తల్లాడ ధర్మ ఘంట** తల్లాడ మండలంలోని రామానుజవరం గ్రామంలో రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబురి దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ నాయకులు రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో పలు పండ్ల మొక్కలను నాటి, పండ్లు,స్వీట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శీలం కోటారెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లోను, రాజకీయాల్లోనూ రాణిస్తున్న ఆయన ఎంతోమందికి చేయూతగా ఉన్నారని అన్నారు. ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిన్నెర వెంకట కృష్ణవేణి, ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, వార్డు మెంబర్లు పసుపులేటి రత్తయ్య,శీలం అంజి రెడ్డి, నంధ్యాల జమున, కిన్నెర తిరుపతమ్మ,, శ్రీకృష్ణ, బ్రహ్మ రెడ్డి , మధుసూదన్ రాజు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కేబుల్ రంగం రక్షణకు 252 జీవో పునఃసమీక్షించాలి



జాయింట్ డైరెక్టర్‌కు కేబుల్ ఓనర్స్ జీూజ వినతిపత్రం

**ధర్మఘంట. హైదరాబాద్, ఫిబ్రవరి 10:** కేబుల్ రంగం మనుగడ, ఉపాధి భద్రత, ప్రజల సమాచార హక్కు పరిరక్షణ దృష్ట్యా ప్రభుత్వ ఉత్తర్వు 252ను పునఃసమీక్షించాలని కేబుల్ ఓనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (జీూజ) ప్రభుత్వాన్ని కోరింది. సోమవారం మధ్యాహ్నం తెలంగాణ సమాచార, ప్రజాసంబంధాల (×&ూ=) రాష్ట్ర కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్‌కు జీూజ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీూజ కన్వీనర్ డాక్టర్ బరిగెల శివ, కోఆర్డినేటర్ చారి, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంచిన్ని వెంకటేశ్వరరావు, జేఏసీ నాయకులు కే.కోటేశ్వర్ రావు, టిడబ్లుజెఏ నేత విరాసత్ అలీ, కేబుల్ అసోసియేషన్ ప్రతినిధులు, ఓనర్లు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 252 జీవో అమలుతో కేబుల్ రంగంలో తలెత్తుతున్న సమస్యలు, అభ్యంతరాలు, కేబుల్ ఓనర్లపై పడుతున్న ఆర్థిక భారం, ఉపాధి సంక్షోభాన్ని వారు లిఖితపూర్వకంగా అధికారులకు వివరించారు. కేబుల్ వ్యవస్థ బలహీనపడితే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమాచార ప్రసారం దెబ్బతింటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జీూజ ప్రధాన డిమాండ్లు వినతిపత్రంలో జీూజ ఈ క్రింది అంశాలను ప్రతిపాదించింది: అప్లికేషన్ పోర్టల్‌లో ప్రత్యేక కాలమ్: కేబుల్ టీవీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలి. పాత విధానమే కొనసాగించాలి: కేబుల్ టీవీ అక్రెడిటేషన్ సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రస్తుత (పాత) విధానాన్ని యథావిధిగా అమలు చేయాలి. అక్రెడిటేషన్ కార్డుల జారీ: రాష్ట్రస్థాయిలో 12, జిల్లా స్థాయిలో 4 కార్డులను ఎలాంటి షరతులు లేకుండా మంజూరు చేయాలి. జిల్లాల వారీగా అధికారిక విచారణ: తెలంగాణలోని అన్ని జిల్లాల్లో కేబుల్ టీవీలో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలను అధికారికంగా సేకరించి పరిశీలించాలి. ప్రత్యేక దీూా రేషన్ కార్డులు: కేబుల్ జర్నలిస్టులందరికీ ప్రత్యేక దీూా రేషన్ కార్డు సదుపాయం కల్పించాలి. ఉచిత వైద్య సదుపాయం: జర్నలిస్టుల కుటుంబ సభ్యులందరికీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించాలి. ఉచిత విద్యా సదుపాయం: జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత విద్యా అవకాశాలు కల్పించాలి.పెన్షన్ పథకం:60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులందరికీ పెన్షన్ పథకం అమలు చేయాలి.నెలవారీ గౌరవ వేతనం:ప్రతి జర్నలిస్టుకు నెలకు రూ.8,000 గౌరవ వేతనం ఇవ్వాలి. అధికారుల స్పందనవినతిపత్రాన్ని స్వీకరించిన జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్.. ప్రతిపాదనలను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు జీూజ ప్రతినిధులు తెలిపారు. త్వరలోనే ప్రభుత్వ స్థాయిలో చర్చలు జరిగే అవకాశం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంతో జరిగేలా సమన్వయంతో పనిచేయాలి...




అడిషనల్ డీసీపీ (లా&ఆర్డర్) ప్రసాద్ రావు

**ఖమ్మం/ ఫిబ్రవరి 10 ధర్మ ఘంట** మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంతో జరిగేలా సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ డీసీపీ (లా&ఆర్డర్) ప్రసాద్ రావు అన్నారు. వైరా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యెక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై వైరా డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో వైరాలోని వెటర్నరీ హాస్పిటల్ భవనంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని,ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టంచేశారు.ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు.

అదేవిధంగా ఎన్నికల ముగిసిన తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొవాలని సూచించారు. సెక్షన్ 163 బిఎన్ ఎన్ ఎస్ అమలులో ఉన్నందున పోలింగ్ కేంద్రల పరిసరాల్లో గుంపులు గుంపులుగా లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో సిసిఎస్ ఏసిపి సర్వర్, సిఐలు, ఎస్సై లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్..

స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం.

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝు

**ధర్మఘంట,ఫిబ్రవరి10,రామగుండం**: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్, మంచిర్యాల జోన్‌లలో మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించేందుకు సుమారు 1500 మంది పోలీస్ భద్రతా సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కమిషనర్ తెలిపారు. కంట్రోల్ రూమ్,క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలు, బెదిరింపులు, దాడులు, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ,ఓటర్లను ప్రభావితం చేసే చర్యలు నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ,ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్



# స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**ఎన్నికల వేళ తప్పుడు సమాచారం ప్రచారం చేయొద్దు**
**సోషల మీడియాపై నిఘా ఉంచాం**
**పోలింగ్ కేంద్రాలకు లకు సెల్ ఫోన్స్,ఎలక్ట్రానిక్ వస్తువులు తేవొద్దు**
**సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహా**




**సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట,తిరుమలగిరి,** కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా 1250 పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం పోలీసు లక్ష్యం అన్నారు.ఓటర్ల మనసు గెలిచి ఎన్నికల బరిలో గెలవాలే తప్ప డబ్బు,మద్యం,బహుమతులు అంటూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని కోరారు.ఓటర్లు కానివారు ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీలలో ఉండకూడదని సూచించారు. ఎన్నికల నియమావళి పట్ల,ఓటు హక్కు పట్ల,ఎన్నికల ప్రాముఖ్యత పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ఓటర్లు,అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని కోరారు.ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేవారు వరుస క్రమంలో నిల్చుని వారి ఓటును ఉపయోగించుకోవాలని,వృద్ధులకు వికలాంగులకు ఓటు హక్కు ముందుగా వినియోగించుకునే అవకాశం కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా చెరవద్దని,100 మీటర్ల పరిధిలో ఓటు వేయమని అభ్యర్థించవద్దని,200 మీటర్ల పరిధి టెంట్లు ఏర్పాటు చేయొద్దని,కరపత్రాలు పంచడం, గుర్తులు చూపడం లాంటివి చేయొద్దని,పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను ఇబ్బందులు పెట్టడం ప్రలోభాలు గురి చేయడం లాంటివి చేయవద్దని,అపోహలు సృష్టించకుండా,తప్పుడు సమాచారం ప్రచారం చేయకుండా ఉండాలని,సోషల్ మీడియాపై జిల్లా పోలీస్ శాఖ నిశిత పరిశీలన ఉన్నదని, ఎవరైనా ఎన్నికల విధానానికి ఆటంకం కలిగించేలా ప్రవర్తించినా,తప్పుడు సమాచారం ప్రచారం చేసినా, అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే భవిష్యత్తులో ఎన్నికల వచ్చే ప్రతిసారి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, యువత ఆదర్శంగా ఉండాలని కోరారు.విజయోత్సవ ర్యాలీలకు బాణాసంచాకు, డీజే లకు అనుమతి లేదన్నారు.ఎవరైనా ఎన్నికల నిబంధన ఉల్లంఘించినట్టయితే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికలకు ఐదు అంచల పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని,పోలింగ్ బూతుల వద్ద,పోలింగ్ లొకేషన్ల వద్ద,100 మీటర్ల పరిధి,200 మీటర్ల పరిధిలో,స్ట్రైకింగ్ ఫోర్సు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్,ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్,ఎన్నికల నియమావళి అమలు టీమ్స్, రూట్ మొబైల్ సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు.పోలింగ్ కేంద్రాలలో ఆన్లైన్ వెబ్ కాస్టింగ్ ఉంటుందని,ఆన్లైన్ ద్వారా ఈ కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. సీసీకెమెరాలతో ఎన్నికలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు.ఓటర్లకు,అభ్యర్థులకు సూచనలు

మీ పేరు తాజా ఓటర్ జాబితాలో ఉన్నదా,లేదా నిర్ధారించుకోండి. పోలింగ్ సెంటర్ కు సెల్ ఫోన్స్,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు,మంట ప్రేరేపిత వస్తువు తేవొద్దు,సెల్ఫీలు దిగవద్దు.మీ పోలింగ్ స్టేషన్ వివరాలు ముందుగానే చూసుకోండి. పోలింగ్ రోజున ఎన్నికల సంఘం చూపిని 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఒకటైనా గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురండి. తెలియని వ్యక్తులకు ఓటర్ ఐడి లేదా ఓటర్ స్లిప్ ఇవ్వొద్దు. రహస్య పద్ధతిలో ఓటు వెయ్యాలి,ఫలానా గుర్తుకు ఓటు వేశానని బయటకు చెప్పవద్దు. కార్యకర్తలు,అభ్యర్థులు ఓటరు స్లిప్స్ పంచవద్దు. పోలింగ్ కేంద్రంలో క్యూలైన్లో నిలబడి మీ యొక్క ఓటు హక్కును వినియోగించుకోండి. సిబ్బంది సూచనలు పాటించాలి. పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం చేయవద్దు. పోలింగ్ కేంద్రం ఆవరణంలో బయట 100 మీటర్ల దూరం లోపల ఎవరైనా ప్రచారం చేసినా,బెదిరించినా,మభ్యపెట్టినా పోలీసు సిబ్బందికి తెలియజేయండి. వికలాంగులను, వృద్ధులను, మహిళలను గౌరవించండి.వారు త్వరగా ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించండి. వేరొక ఓటరు పేరు మీద ఓటు వేయడానికి ప్రయత్నించడం చట్టరీత్యా నేరం.దీనికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయి. కౌంటర్ కేంద్రాల వద్ద గుంపులుగా చేరడం చట్టరీత్యా అనుమతి లేదు అలాంటి వారిపై చర్యలు తీసుకోబడతాయి. సౌండ్ సిస్టం,బాణాసంచా వినియోగించడానికి అనుమతి లేదు.

# మహిళా జర్నలిస్టులకు బెదిరింపులు తప్పడం లేదు

**ఓయు జర్నలిజం విశ్రాంత అధ్యాపకురాలు ప్రొ.పద్మజా షా**
**అంబేద్కర్ వర్శిటీలో ప్రొ. బషీరుద్దీన్ స్మారకోపన్యాసం**







**ధర్మఘంట.** హైదరాబాద్, ఫిబ్రవరి 10, 2026: భారతదేశంలో నేడు మహిళా జర్నలిస్టులు చట్టపరమైన బెదిరింపులు, వృత్తిపరమైన ఒంటరితనం మరియు నిరంతర ఆన్‌లైన్ ట్రోలింగ్ రూపంలో వేధింపులను తప్పడం లేదని ప్రొ.పద్మజా షా ఆవేదన వ్యక్త పర్చారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రఖ్యాత పాత్రికేయులు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొ. యస్. బషీరుద్దీన్ 90వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో స్మారకోపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయ జర్నలిజం విభాగ రిటైర్డ్ అధ్యాపకురాలు ప్రొ.పద్మజా షా హాజరయ్యారు. ఈ సందర్భంగా బషీరుద్దీన్ చిత్ర పటానికి నివాళి అర్పించి "జర్నలిజంపై మహిళల ప్రభావం" అనే అంశంపై స్మారకోపన్యాసం చేశారు. ఆమే మాట్లాడుతూ ప్రొ.బషీరుద్దీన్ జర్నలిజం విభాగ భవిష్యత్తును ముందు చూపుతో అభివృద్ధిబాటలో నడిపించారని, ఈ ప్రక్రియలో ఆయన మహిళలను అద్భుతమైన మార్గాల్లో నిపుణులుగా తీర్చిదిద్దారని ప్రొఫెసర్ పద్మజా కొనియాడారు. ప్రపంచదేశవ్యాప్తంగా, మహిళలు చట్టపరమైన, సామాజిక, మేధోపరమైన అడ్డంకులను అధిగమించి జర్నలిజాన్ని పునర్నిర్మించారన్నారు. మహిళా పాత్రికేయులు, లింగ, హక్కులు, న్యాయం కోసం ఉద్యమించారని, తద్వారా దేశంలో మహిళలు నేడు ఆచరిస్తున్న పరిశోధనాత్మక జర్నలిజంకు పునాది వేసిందని వివరించారు. మహిళా జర్నలిస్టులకు, అడ్డంకులు నిత్యం ఎదురవుతున్నాయని, వారి వారి స్వేచ్ఛా, స్వతంత్ర అభిప్రాయాలకు అంతగా విలువ లేకుండా పాలకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. దేశంలో మహిళలకు ఆస్తి హక్కు లేకుండా, వారికి ఆర్థిక స్వాతంత్ర్యం రాకుండా ఇప్పటికీ అడ్డు పడుతున్నారని ఇది చాలా ప్రమాదకరమని వివరించారు. మహిళలు జర్నలిజం నైపుణ్యాన్ని మాత్రమే కాకుండా, ధైర్యాన్ని కూడా కోరుకుంటున్నారని కానీ ఇప్పటికీ దేశంలో ఇది సాధ్య పడట్లేదన్నారు.. జాతీయ ఉద్యమ సమయంలో మహిళా జర్నలిస్టులు పత్రికలలో మహిళల హక్కులను స్వయం పాలన ఆవశ్యకతను ప్రస్తావిస్తూ సమాజాన్ని జాగృత పర్చారన్నారు. ప్రాంతాల వారిగా మహిళా జర్నలిస్టులు "వార్తలు"గా పరిగణించబడే వాటిని ఎప్పుడూ విస్మరిచలేదన్నారు. గృహ శ్రమను ఆర్థిక పనిగా, వివాహ చట్టాలను చట్టపరమైన అసమానతగా, విద్యను పౌరసత్వంగా, మహిళలపై హింసను ప్రైవేట్ విషయంగా కాకుండా ప్రజా నేరంగా ఉద్ఘాటిస్తూ తమ తమ కళాలకు పదును పెట్టారన్నారు. అలాంటి వారి కోవలో ప్రఖ్యాత మహిళా పాత్రికేయులుగా గుర్తింపు పొందిన వారిలో స్వర్ణ కుమారి దేవి, పండితా రామా భాయి, మాలిని సుబ్రహ్మణ్యం, నేహా దీక్షిత్, రేవతి, స్వాతి చతుర్వేది, రీతు సైరిన్ లాంటి వాళ్ళు ఉన్నారని పేర్కొంటూ వారి ప్రస్థానం గురించి ప్రొ. పద్మజా షా వివరించారు. మహిళా జర్నలిస్టులు స్వతంత్రంగా పనిచేయడానికి ఇష్టపడతారని, కానీ యాజమాన్యాలు వార్తకు విలువ ఇవ్వనప్పుడు వారు స్వతంత్ర జర్నలిస్టులుగా మారి తమ గళం సమాజానికి ఉపయోగపడేలా నిలిచారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రొ. బషీరుద్దీన్ చేసిన సేవలు మరువలేనివని, అంబేద్కర్ వర్శీటీకి మౌళిక వసతుల ఏర్పాటులో ఆయన పాత్ర మరవలేనిదని కొనియాడారు. దేశ వ్యాప్తంగా ప్రొ. బషీరుద్దీన్ గారికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదని, తన పలుకుబడిని ఉపయోగించి విశ్వవిద్యాలయ నిర్మాణానికి, వ్యాప్తికి కృషి చేశారని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజాన్ని జాగృతం చేయడంలో మీడియా ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని ప్రొ. ఘంటా చక్రపాణి ఆందోళన వ్యక్తం చేశారు. పాత్రికేయులు, మీడియా సంస్థలు సామాన్యులకు అండగా నిలవడంలో, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడంలో అటు పాత్రికేయులు, ఇటు మీడియా సంస్థలు తమ తమ పాత్రను పోషించాలని సూచించారు.

కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్. విజయ కృష్ణారెడ్డి కార్యక్రమ ఆవశ్యకతను వివరిస్తు, ముఖ్య అతిథిని సభకు పరిచయం చేశారు. కార్యక్రమంలో మీడియా అకాడమీ మాజీ చైర్మన్ దేవులపల్లి అమర్ పాల్గొని భారతీయ పాత్రికేయ రంగానికి ప్రొ. యస్. బషీరుద్దీన్ చేసిన సేవలను గుర్తు చేశారు. జర్నలిజం విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సునీల్ కుమార్ పోతన వందన సమర్పణ చేయగా కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం.. గుండె, షుగర్, బీపీ రోగులకు ఉచిత పరీక్షలు**






**ధర్మఘంట,ఫిబ్రవరి 10, తుంగతుర్తి** :గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా స్వాతంత్ర సమరయోధులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత పాలవరపు రాములమ్మ లక్ష్మీనరసయ్య, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు విశ్రాంత ఉపాధ్యాయుడు ఓరుగంటి సత్యనారాయణ ల జ్ఞాపకార్థం వారి కుమారులు పాలవరపు సంతోష్, ఓరుగంటి సుభాష్, శ్రీనివాస్ ల సహకారంతో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలోని విశ్రాంతి ఉపాధ్యాయుల భవనంలో మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ తుంగతుర్తి మండల శాఖ అధ్యక్షులు పాలవరపు సంతోష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ రేపాల మదన్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ శిబిరంలో గుండెకు సంబంధించిన వ్యాధులు, షుగర్, బీపీ, ఆర్థోపెడిక్, జనరల్ మెడిక్ వంటి దీర్ఘకాలిక రోగాల పై ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. హైదరాబాదులోని యశోద హాస్పిటల్ అనుభవజ్ఞులైన వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన సూచనలు అందించారు.ఈ వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని లయన్స్ క్లబ్ సభ్యులు వెల్లడించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువ వికాసం కార్యక్రమా నిర్వహించి విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల పై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి గట్టుపల్లి అశోక్ రెడ్డి, రీజియన్ చైర్మన్ కొండ సంతోష్ కుమార్, జోనల్ చైర్మన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, లయన్స్ క్లబ్ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి,కార్యదర్శి పులుసు వెంకన్న, కోశాధికారి గుండగాని రాము, సంయుక్త కార్యదర్శి ఎనగందుల గిరి, సభ్యులు దుగ్యాల రవీందర్ రావు, కేతిరెడ్డి లతా విజయ కుమార్ రెడ్డి, కేక్ రెడ్డి రవీందర్ రెడ్డి,వంగాల వెంకన్న, డాక్టర్ చారి, గుజ్జ భాస్కర్ తదితర

## హైదరాబాద్‌లో భారీ 'డిజిటల్ అరెస్ట్' ముఠా గుట్టురట్టు: ముగ్గురు కీలక నిందితుల అరెస్ట్




**ధర్మఘంట.** ఫిబ్రవరి 10. హైదరాబాద్: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాను హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు. రూ. 1.07 కోట్ల భారీ సైబర్ మోసానికి పాల్పడిన కేసులో ఢిల్లీకి చెందిన ముగ్గురు కీలక నిందితులను అరెస్ట్ చేసినట్లు సైబర్ క్రైమ్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ వి. అరవింద్ బాబు వెల్లడించారు.

**అరెస్టయిన నిందితుల వివరాలు:**

2: గుర్దీప్ సింగ్ అలియాస్ లక్కీ నారంగ్ (42) మనీ ఎక్స్ఛేంజ్ మరియు ట్రావెల్ వ్యాపారి.
-3: హర్ ప్రీత్ సింగ్ అలియాస్ కరణ్ కౌశిక్ (36) =ా టెక్నీషియన్.
-4: కుమార్ మోహిత్ అలియాస్ మోహిత్ కౌశిక్ (30) వ్యాపారి.(ఈ కేసులో ఖాతాదారుడైన దీపక్, ఖాతా సరఫరాదారు ప్రశాంత్ కుమార్‌లను గతంలోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు).కేసు వివరాలు: హైదరాబాద్‌కు చెందిన 62 ఏళ్ల బాధితుడికి అక్టోబర్ 16, 2025న ఒక ఫోన్ కాల్ వచ్చింది. తాము ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని, బాధితుడి ఆధార్ కార్డు మరియు ఫోన్ నంబర్ అక్రమ కార్యకలాపాల్లో వినియోగించబడ్డాయని నిందితులు భయపెట్టారు. మనీ లాండరింగ్ విచారణ పేరుతో బాధితుడిని మానసిక ఒత్తిడికి గురిచేసి, అరెస్ట్ చేస్తామని బెదిరించి రూ. 1,07,00,000 (కోటి ఏడు లక్షలు) వివిధ బ్యాంకు ఖాతాల్లో జమ చేయించుకున్నారు.

**నేర విధానం (:**1. నకిలీ అధికారులు: సీబీఐ, కస్టమ్స్, ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని పరిచయం చేసుకుంటారు. 2. డిజిటల్ అరెస్ట్: బాధితుడు డ్రగ్స్ లేదా టెర్రరిజం కేసుల్లో చిక్కుకున్నారని నమ్మిస్తారు. వారంటు ఉందంటూ వీడియో కాల్ ద్వారా 'డిజిటల్ అరెస్ట్' చేసి గంటగంటకూ నివేదించాలని ఆదేశిస్తారు. 3.డబ్బు వసూలు: అమాయకత్వాన్ని నిరూపించుకోవడానికి ఆస్తులను నగదుగా మార్చి సుప్రీంకోర్టుకు సమర్పించాలని చెప్పి తమ ఖాతాలకు బదిలీ చేయించుకుంటారు. పోలీసుల దర్యాప్తు: నిందితులు ఢిల్లీ, జైపూర్ వంటి నగరాల్లోని హోటళ్లలో బస చేస్తూ, కమీషన్ ఆశ చూపి ఇతరుల బ్యాంకు ఖాతాలను సేకరిస్తారు. బాధితుల నుండి వచ్చే డబ్బును వెంటనే ప్రధాన సూత్రధారికి బదిలీ చేస్తారు. నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లలో అనేక బ్యాంకు ఖాతాల వివరాలు లభ్యమయ్యాయి. వీరికి గుజరాత్, కేరళ, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరిగిన పలు సైబర్ నేరాలతో సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.ప్రజలకు సూచనలు నకిలీ కాల్స్ నమ్మవద్దు: పోలీసులు, సీబీఐ లేదా కోర్టు అధికారులు ఫోన్ కాల్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయరు.డబ్బు చెల్లించవద్దు: కేసుల నుండి విముక్తి కలిగిస్తామని ఏ ప్రభుత్వ సంస్థ డబ్బు డిమాండ్ చేయదు.వ్యక్తిగత వివరాలు: ఓటీపీ, ఆధార్, బ్యాంకు వివరాలను అపరిచితులకు షేర్ చేయవద్దు.ఖాతాలు ఇవ్వవద్దు: మీ బ్యాంకు ఖాతాలను ఇతరులకు వాడకానికి ఇస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.సైబర్ మోసానికి గురైతే: వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయండి లేదా అఅ లో ఫిర్యాదు చేయండి.డి. జోయల్ డేవిస్, పర్యవేక్షణలో, ఏసీపీ ఆర్.జి. శివ మారుతి మార్గదర్శకత్వంలో ఇన్‌స్పెక్టర్ కె. ప్రసాదరావు మరియు వారి బృందం ఈ కేసును ఛేదించారు.(వి. అరవింద్ బాబు) డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, సైబర్ క్రైమ్స్, హైదరాబాద్

## నేడు శ్రీరామం జయలక్ష్మి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు.......






**ఖమ్మం ఫిబ్రవరి 10 ధర్మ ఘంట** ఖమ్మం గుట్టల బజార్ లోని కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణ రామ మందిరంలో ఈ నెల 11న బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీరామం జయలక్ష్మి సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరాముల జగదీశ్వర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత ప్రముఖ స్త్రీ స్వర గాయకులు డాక్టర్ దీక్షిత్ సుబ్రహ్మణ్యంచే అన్నమయ్య కీర్తనలు, శ్రీరాముల జగదీశ్వర రావుచే భక్త రామదాసు కీర్తనలు, చిరంజీవి శ్రీరాముల ధీయాన్ని నృత్య ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి బి.రాజ గోపాల్, కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీ ఛైర్మన్ మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, ఆరాధ్య ఎమర్జెన్సీ హాస్పిటల్ ఎమ్ డి డాక్టర్ ఎం.కోటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త దేవత రాజారావు హాజరు కానున్నట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఫిబ్రవరి 12న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**




**ధర్మఘంట ఫిబ్రవరి 10 భువనగిరి:**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు,వ్యవసాయ కూలీల,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాపిత "సార్వత్రిక సమ్మె"లో వ్యవసాయకార్మికులు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా మంగళవారం ఒక ప్రకటన ద్వారా కోరారు.దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ సమ్మె కేవలం ఒక నిరసన కాదని, ఇది ప్రజల బతుకుల కోసం మోదీ విధానాలపై ప్రజా తిరుగుబాటని తెలిపారు. ప్రధానంగా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కొత్త ఉపాధి చట్టం విబి-జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు -2025 రద్దు చేయాలని,నూతన జాతీయ విత్తన చట్టాన్ని రద్దు చేయాలని,ఇన్సూరెన్స్ రంగంలో 100% ఎఫ్.డి.ఐని రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటీకరించరాదని,సంఘటిత,అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని,ఉపాధి హామీ పనిని సంవత్సరానికి 200 రోజులకు పెంచి,రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలనే డిమాండ్స్ సాధన కోసం ఈ సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. ఇది కేవలం ఉపాధి కోసం పోరాటం కాదని,ప్రజాస్వామ్యం కోసం,దేశ భవిష్యత్తు కోస మని ఈ సమ్మెలో కార్మికులు,రైతులు, వ్యవసాయ కూలీలు,పేదలు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలి నర్సింహ పిలుపునిచ్చారు.

# ప్రజాస్వామ్య సవాళ్లు...రాజకీయ పార్టీల పాత్ర...!

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరున్న భారతదేశం,2014 తర్వాత నరేంద్ర మోదీ నాయకత్వంలో మిశ్రమ పాలన వ్యవస్థగా మారుతున్నట్లు వివిధ అంతర్జాతీయ నివేదికలు సూచిస్తున్నాయి.ఫ్రీడమ్ హౌస్ 2025 నివేదిక ప్రకారం.. భారతదేశం దేశంలో ప్రజాస్వామ్యం,స్వేచ్ఛలు గణనీయంగా తగ్గిపోయి,పూర్తి స్వేచ్ఛ దేశం నుండి "పాక్షిక స్వేచ్ఛ స్థాయికి చేరుకొని,ప్రపంచ దేశాల్లో మనదేశం స్కోరు 63/100 కు పడిపోయింది.వెరైటీ ఆఫ్ డెమోక్రసీ (వి-డెమ్) ఇన్‌స్టిట్యూట్ 2025 రిపోర్ట్‌లో భారతదేశాన్ని 'ఎలక్టోరల్ ఆటాక్రసీ'గా వర్గీకరించింది. అనగా ఎన్నికల ద్వారా నడిచే అధికారవాదం లేదా ఎన్నికలతో మాస్క్ చేసిన డిక్టేటర్‌షిప్ అని అర్థం.దీని వల్ల ప్రపంచంలో ప్రజాస్వామ్యం తగ్గిపోతూ అధికారవాదం వైపు మారుతున్న 45 దేశాలలో ఒకటిగా గుర్తించబడింది.ఈ మార్పులు ఫార్మల్ సంస్థలను రద్దు చేయకుండా,అన్‌ఫార్మల్ నార్మ్స్ ద్వారా ప్రజాస్వామ్య ఎరోషన్‌కు దారి తీస్తున్నాయని,సివిల్ లిబర్టీలు తగ్గుతూ,ఎగ్జిక్యూటివ్ చెక్స్ బలహీనపడుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు.ఈ సందర్భంలో జాతీయ మరియు ప్రాంతీయ పార్టీల పాత్ర కీలకమవుతుంది.అయితే రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో సహాయపడుతున్నాయా లేదా ప్రజాస్వామ్య క్షీణతకు సహకరిస్తున్నాయా? అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.ప్రజాస్వామ్య క్షీణతకు వెలుగు చూస్తున్న సంఘటనలు సాక్ష్యాలుగా ఆందోళన కలిగిస్తున్నాయి. 2010లో సివిల్ లిబర్టీల స్కోరు 42/60 ఉండగా, 2023 నాటికి అది 33/60కి పడిపోయింది.సెడిషన్ కేసులు 2010-2021 మధ్య 28% పెరిగాయి,2014 తర్వాత 96% పెరిగాయి.ఉపా అరెస్టులు 2015-2019 మధ్య 72% పెరిగాయి.మీడియా స్వేచ్ఛ ర్యాంకు 2023లో 161/180కి పడిపోయింది.మైనారిటీలపై హింస 2014 తర్వాత 97% పెరిగిందని,పార్లమెంటరీ స్క్రూటినీ 71% నుండి 13%కి తగ్గిందని,ఇదంతా విపక్షాల హరాస్‌మెంట్,మీడియా ఇంటిమిడేషన్ ద్వారా జరుగుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి.ఎకనామిస్ట్ డెమాక్రసీ ఇండెక్స్ ప్రకారం... భారతదేశం 'ఫ్లావ్డ్ డెమాక్రసీ'గా ఉందని,ఫ్రీడమ్ హౌస్ ఇండియాను' పార్ట్లీ ఫ్రీ'గా వర్గీకరించింది.వి-డెమ్ రిపోర్ట్‌లో భారతదేశం ఆటాక్రటైజేషన్ ప్రక్రియలో ఉందని,మీడియా స్వాతంత్ర్యం,సివిల్ సొసైటీపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు.ఈ మార్పులు హిందూ నేషనలిజం, మైనారిటీలపై దాడులు మరియు విపక్షాల దమనంతో ముడిపడి ఉన్నాయి.



**జాతీయ పార్టీల పాత్ర**

బీజేపీ ఆధిపత్యం మరియు కాంగ్రెస్ బలహీనత జాతీయ స్థాయిలో ప్రభావం చూపుతున్నాయి.భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మోదీ నాయకత్వంలో హిందూ నేషనలిజం,ఆర్థిక సంస్కరణలు మరియు దృఢమైన విదేశాంగ విధానాలతో డామినేట్ చేస్తోంది. అయితే,ఇది ప్రజాస్వామ్య ఎరోషన్‌కు కారణమవుతున్నట్లు విమర్శలు ఉన్నాయి.బీజేపీ ప్రభుత్వం కింద,సెడిషన్ చట్టాలు,ఉపా వంటివి విపక్షాలు, మీడియా, సివిల్ సొసైటీపై ఉపయోగించబడుతున్నాయి. మైనారిటీలపై దాడులు, మతపరమైన పోలరైజేషన్ పెరిగాయి. ఇది సెక్యులరిజం బలహీనపడటానికి దారి తీస్తుంది. మరోవైపు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (కాంగ్రెస్) విపక్షంగా బలహీనపడింది.దాని ఆర్థిక సంస్కరణలు, సామాజిక న్యాయం ఎజెండా ఉన్నప్పటికీ, అంతర్గత విభేదాలు,డైనాస్టిక్ పాలిటిక్స్ కారణంగా ఇది ప్రభావవంతమైన చెక్‌గా మారలేదు.కాంగ్రెస్ బలపడితే, ప్రజాస్వామ్య సంస్కరణలకు మార్గం సుగమమవుతుంది.కానీ, ప్రస్తుతం ఇది బీజేపీ డామినెన్స్‌కు ప్రత్యామ్నాయంగా కనిపించడం లేదు. ప్రాంతీయ పార్టీల పాత్ర ఫెడరలిజం మరియు ఓపోజిషన్ స్ట్రెంగ్త్ ప్రాంతీయ పార్టీలు భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.అవి రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని కాపాడుతూ,జాతీయ పార్టీల డామినెన్స్‌ను సవాలు చేస్తాయి. తెలంగాణలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్,ముందు టీఆర్ఎస్) రాష్ట్ర అభివృద్ధి, స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి, జాతీయ స్థాయి సవాళ్ల నుండి రాష్ట్రాన్ని రక్షించింది.అయితే, ప్రాంతీయ పార్టీలు కూడా కుల, ప్రాంతీయ పోలరైజేషన్‌కు కారణమవుతున్నాయి. తమిళనాడులో డిఎంకే,ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీపీ, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ వంటివి రాష్ట్రాలలో బలమైన విపక్షంగా పనిచేస్తూ ప్రజాస్వామ్య క్షీణతను తగ్గిస్తాయి.ప్రాంతీయ పార్టీలు కోలిషన్ గవర్నమెంట్స్‌లో కీలకమవుతున్నాయి. 1989 నుండి అవి జాతీయ రాజకీ యాల్లో ప్రభావం చూపుతున్నాయి.అయితే, బీజేపీ డామినెన్స్ కింద, ప్రాంతీయ పార్టీలు కూడా హరాస్‌మెంట్ ఎదుర్కొంటున్నాయి,ఇది ఫెడరలిజాన్ని బలహీనపరుస్తుంది. తెలంగాణలో రాజకీయ స్థిరత్వం ముఖ్యం. జాతీయ సవాళ్లు రాష్ట్రాన్ని ప్రభావితం చేస్తాయి,కానీ, ప్రాంతీయ పార్టీలు గ్రాస్‌రూట్స్ మూవ్‌మెంట్స్ ద్వారా మార్పు తీసుకురావచ్చు.

మార్పు కోసం మార్గాలు ప్రజలు మరియు పార్టీల బాధ్యత ప్రజాస్వామ్య ఎరోషన్ సామాజిక అసమానతలను పెంచుతుంది. ప్రభుత్వాలు దారిద్ర్య నిర్మూలన, మానసిక ఆరోగ్య సేవలు మరియు సంస్కరణలపై దృష్టి పెట్టాలి.బలమైన విపక్షం(కాంగ్రెస్ లేదా ప్రాంతీయ పార్టీలు) మరియు గ్రాస్‌రూట్స్ మూవ్‌మెంట్స్ ద్వారా మార్పు సాధ్యం.ప్రజలు ఓటు హక్కును సరిగ్గా ఉపయోగించి,మంచి భవిష్యత్తును నిర్మించాలి.ఈ విషయాలను చట్టసభల్లో చర్చించి,మార్పు కోసం పోరాడాలి.లేకుంటే,భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అనే పేరు కోల్పోయే ప్రమాదం ఉంది.

**గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్.**

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**ఇన్చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్.**






**ధర్మఘంట, ఫిబ్రవరి 10,** రాజన్న సిరిసిల్ల: మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 11వ తేదీన బుధవారం సిరిసిల్ల, వేములవాడలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిరిసిల్ల గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి తీసుకున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ఈసీ నిబంధనలకు మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 100 మీటర్ల వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, వీల్ చైర్ సౌకర్యం కల్పించామని తెలిపారు.సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు అందరూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పీఓ డైరీ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించాలని వివరించారు. ఈ నెల 13 వ తేదీన సిరిసిల్ల, వేములవాడ సినారే కళామందిర్ లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయని, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారని, మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారని వెల్లడించారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు, మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిజర్వ్ స్టాఫ్ తో కలిపి రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మంది, రెండు మున్సిపాలిటీల్లో ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేశామని వెల్లడించారు.ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పిఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలని వివరించారు.పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, అధికారులు జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసాచారి, భారతి, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ పోలింగ్ కు పటిష్ట ఏర్పాట్లు.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్..**

**ఖమ్మం ఫిబ్రవరి 10 ధర్మ ఘంట**

జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఫిబ్రవరి 11 బుధవారం న నిర్వహించే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలతో పాటు రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, స్ట్రాంగ్ రూం కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను విజవంతంగా పూర్తి చేసిన స్ఫూర్తితో జిల్లాలో పురపాలక ఎన్నికలను పకడ్బందీ చర్యలతో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 11 బుధవారం జిల్లా పరిధిలో ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీ లలో వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. ఓటు హక్కు అందరి భాధ్యత అని, ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు.




జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 117 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్నికల సజావు నిర్వహణకు పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసి, మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు వివరించారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు సరిపడా బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసీల్దారు లక్ష్మి, ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్లు నరసింహ, రామదుర్గారెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలను ఢీకొట్టిన బొలెరో..ఇద్దరికీ తీవ్ర గాయాలు





**చిన్నారులకు తృటిలో ప్రాణాపాయం**

**నుజ్జయిన ద్విచక్ర వాహనాలు**

**ధర్మ ఘంట ఫిబ్రవరి 10 మర్రిగూడ :**

నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామ శివారులో మర్రిగూడ-మాల్ ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.చండూరు నుంచి హైదరాబాద్(రాణిగంజ్)వెళ్తున్న బొలెరో వాహనం అతివేగంగా వచ్చిన ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను బలంగా ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..అన్న,చెల్లెలు సూరు రేణుక,మోర శివ వీరు తమ ద్విచక్ర వాహనంపై మాల్ నుంచి కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామానికి వెళుతుండగా,రాంరెడ్డిపల్లి గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా వచ్చిన బొలెరో వాహనం వీరిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రేణుక,శివలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి 108 వాహనంలో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నల్గొండ ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదంలో సరంపేట గ్రామానికి చెందిన ఈద స్వామి,స్వప్నలకు స్వల్ప గాయాలయ్యాలతో మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ ప్రమాద సమయంలో వాహనాలపై ఉన్న ఇద్దరు చిన్నారులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనాలు పూర్తిగా నుజ్జు నుజ్జయ్యాయి.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి,బొలెరో డ్రైవర్ నిర్లక్ష్యంపై విచారణ చేపడుతున్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం:- కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ



**ధర్మఘంట,ఫిబ్రవరి10,కోదాడ:-**

కోదాడ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆర్డిఓ సూర్యనారాయణ వెల్లడించారు. కోదాడ పట్టణంలోని సిసిఆర్ విద్యా నిలయం పంపిణీ కేంద్రం నుంచి మంగళవారం ఎన్నికల అధికారులు పోలింగ్ సామాగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు ఈ సందర్భంగా కోదాడ ఆర్డిఓ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో మొత్తం 491 మంది సిబ్బంది పాల్గొంటున్నారని తెలిపారు వీరిలో అధికారులు పీవోలు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు ఏపీవోలు,ఇతర ఎన్నికల సిబ్బంది ఓపిఓ లు ఉన్నారని చెప్పారు, బ్యాలెట్ బాక్సులు సహా అవసరమైన అన్ని సామాగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ బూతులకు చేరుకున్నారని పేర్కొన్నారు పోలింగ్ ప్రశాంతంగా నిష్పక్షపాతంగా జరిగేలా పట్టణ వ్యాప్తంగా సుమారు 200 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో తెలిపారు ఎన్నికల నిబంధనను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పట్టణమంతా పోలీసుల పహారాలో ఉంటుందని స్పష్టం చేశారు ప్రజాస్వామ్య పండుగ భావించే ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు.

## తెలంగాణలో ఇప్పటికీ బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోంది

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**ఖమ్మంజిల్లా ఉద్యోగ సంఘ నేతలతో మాట్లాడిన ఫోన్ కాల్ ట్యాపింగ్**



చెన్నూరి అన్వేషి ఎగ్జికూటివ్ ఎడిటర్ బీఆర్ఎస్ నేతల వద్ద ఇంకా ట్యాపింగ్ పరికరాలు ఉన్నాయి తెలంగాణలో ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతల వద్ద ఇంకా ట్యాపింగ్ పరికరాలు ఉన్నాయని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ఇప్పటికీ కొనసాగుతోందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతల వద్ద ఇంకా ట్యాపింగ్ పరికరాలు ఉన్నాయని ఆరోపించారు బీఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో అధికారదుర్వినియోగం తో సాగించిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నేటికి ఆ పార్టీ నేతలు కొనసాగిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందుకు ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘాల నేతలతో నేను మాట్లాడిన ఫోన్ కాల్ ట్యాపింగ్ నిదర్శనమని పొంగులేటి వెల్లడించారు.

మంగళవారం మీడియాతో మాట్లాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నేతలు ఇంకా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారన్న అనుమానం ఉంది అన్నారు. మా ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుంటుందన్నారు.కార్పొరేటర్లతో నిర్వహించిన కాన్ఫరెన్స్ కాల్ లో నేను ఏం మాట్లాడానో ట్యాపింగ్ చేసి విన్నారు అని, నేను ఉద్యోగ సంఘం నాయకుల తో మాట్లాడిన మాటలు ఎలా విన్నారో విచారణ చేస్తాం అని తెలిపారు. బీఆర్ఎస్ పెద్దల వద్ద ఇంకా ఫోన్ ట్యాపింగ్ పరికరాలు ఉన్నాయని ఆరోపించారు.

ఏ మామిడి తోటలలో, ఫామ్ హౌస్ లలో ట్యాపింగ్ పరికరాలు పెట్టి అక్రమ ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారో? దర్యాప్తు చేస్తామని, చట్టపరంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు, జడ్జీలు, వ్యాపారులు, జర్నలిస్టులు, సెలబ్రెటీలు, భార్యభర్తల ఫోన్లను కూడా బీఆర్ఎస్ పాలకులు అప్పట్లో బీఆర్ఎస్ పాలకులుఅప్పట్లో ట్యాపింగ్ చేశారని ఇప్పటికీ కూడా వారి వద్ద ట్యాపింగ్ పరికరాలు ఉన్నాయన్న అనుమానాలపై ప్రభుత్వం దర్యాప్తు చేస్తుందన్నారు